ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 12-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పైసలు

నాన్ గెజెటెడ్ ఉద్యోగుల కోర్కెలకు ప్రభుత్వ తిరస్కృతి

రాష్ట్ర ఆర్థికస్థితి క్లిష్టంగావున్నదని మంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ధరలు తగ్గించాలని ఆలోచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 11 :

రాష్ట్రప్రభుత్వం వార్షికాదాయంలో చాదాపు మూడవవంతు ప్రభుత్వోద్యోగుల జీతాలపై ఖర్చు అవుతున్నదని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

ఎన్. జి. ఓ. ల కోర్కెలను తీర్చడాన్ని గురించి ప్రశ్నలు రాగా ప్రభుత్వఆర్థికస్థితి క్లిష్టంగా ఉన్నదిగనుక వారి కోర్కెలను తీర్చడంసాధ్యంకాదని, ఆకోర్కెలను తీర్చాలంటే సాలీనా రు. 2 కోట్లు అదనపు ఖర్చు కాగలదని ఆర్థికమంత్రి చెప్పారు.

సభపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు ఇ. అయ్యపురెడ్డి, సి. డి. నాయుడు గారల ప్రశ్నకు జవాబుచెబుతూ 1962-63 లో మొత్తము రాష్ట్ర ఆదాయము రు.102 కోట్లు కాగా, ప్రభుత్వోద్యోగుల జీతాలపై రు. 32 కోట్ల 50 లక్షలు ఖర్చులయినదని అర్థికమంత్రి అన్నారు.అంటే ఇదిమొత్తంలో 31.84 శాతం అన్నమాట.

అర్థికమంత్రి ఈ సందర్భంలో ఇంకా ఈ క్రింది వివరాలు ఇచ్చారు: "మొత్తం ఆదాయంలో పింఛనుల క్రింద 1.94 శాతం, ప్రయాణభత్యాలు, దినభత్యాలుక్రింద 3.6 శాతం, వాహనాలక్రింద 0.52 శాతం ఖర్చు అయినది."

ప్రభుత్వం దుబారాను, ఖర్చును తగ్గించడానికి ప్రయత్నం చేస్తుందా అని శ్రీ సి. డి. నాయుడు వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రభుత్వ సబ్సిడీలో 10 శాతం తగ్గించాలని గత సంవత్సరం నిర్ణయించామని, కొన్ని కార్యాలయాలలో తరలింపు తేదాలతో ఆ నిర్ణయం అమలు జరుపబడినదని, అలాగే ప్రభుత్వశకటాలయ్యే పెట్రోలు వగైరా ఖర్చు తగ్గించడానికిగూడా యత్నం చేస్తున్నామని అర్థిక మంత్రి చెప్పారు.

జిల్లాలలో మంత్రుల పర్యటన సందర్భంలో జిల్లా ఉద్యోగులు మొత్తం మంత్రుల దర్శనార్థం రావడంవల్ల అనవసర వ్యయం అవుతున్నదని శ్రీ టి. కే. శర్మ, శ్రీ జి. సి. వెంకన్నగార్లకు జవాబు చెబుతూ మంత్రుల జిల్లా పర్యటనలో క్రింది ఉద్యోగులు గుర్తుగూడాన్ని మంత్రు లందరు నిరుత్సాహపరుస్తున్నారని, కేవలం అమలుకి సంబంధించిన శాఖోద్యోగులు మాత్రమేవస్తే చాలునని సూచనలు పంపామని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

ఎన్. జి. ఓ.ల కరువుభత్యం

ఎన్. జి. ఓ.ల కరువు భత్యం పెంచాలని చేస్తున్న ఆందోళనను గమనించి ప్రభుత్వం యేమైనా చర్యతీసుకుంటుందా అని శ్రీయుతులు టి. వి. యస్. చంపతిరావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వెల్లంకి విశ్వేశ్వరరావు, ఏ. సర్వేశ్వరరావు ప్రభృతుల అనుబంధ ప్రశ్నలకు జవాబు చెబుతూ, ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ అర్థికస్థితి క్లిష్టంగా వున్నదని, అందువల్ల ఎన్. జి. ఓ. ల కోర్కెను వెంటనే తీర్చడం సాధ్యంకాదని అర్థికమంత్రి అన్నారు. ధరలు తగ్గించడానికి, తద్వారా చిన్న ఉద్యోగులకు కొంత ఉపశమనం కల్గించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటూనే వున్నాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మరొక ప్రశ్నకు జవాబుచెబుతూ ఎన్. జి. ఓ.ల కోర్కెప్రకారం కరువుభత్యం పెంచితే, సాలీనా రు. 2 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని ఆయన అన్నారు.

డిప్యూటీ కలెక్టర్లపోస్టులు రద్దుచేస్తే వారివారిగా మిగులుతుందని శ్రీ గంజి లచయ్య సూచించగా అర్థికమంత్రి ఆ సూచనను విరమించారు.

పంచాయతీసమితి అధ్యక్షులు వెలో కనీసం ఒకవారంలోజాబు జీతాలు సరిగా పంపాయా అని చేస్తే మంచిదని శ్రీ పోతులగుండ్ల య్య సూచించగా అర్థికమంత్రి ఇట్లా అన్నారు: "ఒక సమితి అధ్యక్షులేకాదు. శాసనసభ్యులు, మంత్రులు – అందరూ పాడయాత్రచేస్తే మంచిది. కాని వీటివల్ల పెద్దగా పొదుపు అయ్యేది ఏమీలేదు."

ప్రతిపక్షాలచే ఐక్య ప్రతిఘటన

జనసంఘ్ నాయకుడు వాజ్‌పేయీ ఆశాభావం

మదరాసు, నవంబరు 10 : పార్లమెంటులోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు, అన్నీ, పార్లమెంటు సభలలో పనిచేయటానికిగాను ఒకేపార్టీగా ఏర్పడగలవనే ఆశిస్తున్నానని, రాజ్యసభలో జనసంఘవర్గం నాయకుడు పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీఅటల్‌బిహారీ వాజ్‌పేయీ నేడిక్కడ వ్యక్తంచేశారు. దీని కోసం, అందరికీ వర్తించగల ఒక కనీస కార్యక్రమాన్ని గురించి లయా పక్షాలమధ్య ఒకఒడంబడికగూడా కుదిరిందని ఆయనతెలియజేశారు.

వైవా దురాక్రమణ, అవినీతి నిర్మూలన, అధికధరలు మొదలైన అంశాలు యీ కనీస కార్యక్రమంలో చేరివున్నాయని పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ జనసంఘం నాయకుడు పేర్కొన్నారు. నమ్మైక్యప్రతిపక్షం పార్లమెంటులోను, పార్లమెంటు వెలుపలా కూడా కాంగ్రెసుకు వటిష్ఠమైన ప్రత్యామ్నాయ వర్గంగా వ్యవహరించగలదనే ఆశిస్తున్నానన్నారు.

ఇంగ్లీషుమాట్లాడే హిందీని ప్రవేశపెట్టాలనీ లయా పని ఎంతశీఘ్రంగా జరిగితే అంతమంచిదనీ శ్రీ వాజ్‌పేయీ అన్నారు.

సహకారసేద్యం: ఆర్. ఎస్. గుప్త సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 10: ప్రచారం కంటె ఆచరణలో మంచి ఫలితాలు చూపించడంద్వారా భారత రైతాంగం దృష్టిని సహకారసేద్యంవైపు ఆకర్షించవచ్చునని 'ఎకనమిక్‌రివ్యూ' తాజాసంచికలో శ్రీ ఆర్. ఎస్. గుప్త వ్రాశారు. రైతుల ధోరణిలోనే ఈ విధానం జయప్రదం కావడానికి మార్గం చిర్చుతుందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వాలు ఏ విధమయిన అనుమానాలు, సందేహాలు, పెట్టుకోకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికార సహకారవాదులు ముఖ్యంగా రాజకీయవాదులు ఉత్సాహంతో ప్రజలదగ్గరకు వెళ్లి నచ్చజెప్పవలగలని సూచించారు.

దేశంలోని వివిధ వ్యవసాయక్షేత్రాలను సందర్శించినదిన శ్రీ గుప్త ఈ వ్యాసం వ్రాశారు.

భారత్ సహాయానికి కాంగో కృతజ్ఞత

రాష్ట్రపతికి ప్రధాని అదౌలా లేఖ: మన సైనికుల సాహసపరాక్రమాలకు జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 11 : కాంగో ప్రాదేశిక సమగ్రతను పునః స్థాపించటంలో భారతసేన చేసిన విశేష సేవను కొనియాడుతూ, కృతజ్ఞత వెల్లడిస్తూ ఆ దేశపు ప్రధాని స్టానీ అదౌలా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒకజాబు వ్రాశారు.

కాంగోలో సమతిధ్వర్యాన శాంతిస్థాపనకు వచ్చిన భారత సేనాదళాలు తిరిగి స్వదేశం వచ్చే సందర్భంలో శ్రీ అదౌలా అక్టోబరు 22–న ఈ జాబును వ్రాశారు.

అది అందినమీదట రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈనెల 2–న శ్రీ అదౌలాకు ఇట్లా జవాబు వ్రాసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశారు. కాంగో జాతీయ సమగ్రతను పునః స్థాపించటంలో భారతసేన చేసిన విశేష సేవను కొనియాడుతూ, కృతజ్ఞత వెల్లడిస్తూ ఆ దేశపు ప్రధాని స్టానీ అదౌలా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒకజాబు వ్రాశారు.

కాంగోలో సమతి ఆధ్వర్యాన శాంతిస్థాపనకు వచ్చిన భారత సేనాదళాలు తిరిగి స్వదేశం వచ్చే సందర్భంలో శ్రీ అదౌలా అక్టోబరు 22–న ఈ జాబును వ్రాశారు.

అది అందినమీదట రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈనెల 2–న శ్రీ అదౌలాకు ఇట్లా జవాబు వ్రాసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశారు. కాంగో జాతీయ సమగ్రతను పునః స్థాపించటంలో భారతసేన చేసిన విశేష సేవను కొనియాడుతూ, కృతజ్ఞత వెల్లడిస్తూ ఆ దేశపు ప్రధాని స్టానీ అదౌలా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒకజాబు వ్రాశారు.

శ్రీ అదౌలా తమలేఖతో, నిర్మమతతోనూ, సమర్థతోనూ భారతసేన చేసిన సహాయానికి కాంగో ప్రజలు, అధ్యక్షుడు, ప్రభుత్వం తరపున కృతజ్ఞత వెల్లడించారు. భారతీయులు ఏయే గుణాలకు ప్రసిద్ధి కెక్కారో అవన్నీ వాస్తవమని ఇక్కడ వారి పనితీరువల్ల మాకు ధృవపడింది. ఇక్కడ వున్నంతకాలమూ వారు చూపిన క్రమశిక్షణా, సేవాసక్తీ అందరి ప్రాయమైనవి. వీటివల్ల వారు మా ప్రజల దేశాభిమానాలను చూరగొన గలిగారు. భారతీయులుపట్ల మా కెటువంటి భావాలు ఏర్పడినవో ఆ 'వీరులే' మీకు వెల్లడించగలరని నా నమ్మకం.

గత డిసెంబర్‌లో కసంగాలో భారత సైనికులు నిర్వహించిన 'కార్యం' వారిని గర్వాన్నీ, పరాక్రమాన్నీ మాకు వెల్లడి చేసింది. జనరల్ ప్రేమ్ చంద్, బ్రిగేడియర్ నారోదాల అధినాయకత్వాన ఎలిజబెత్ విల్లేలోనూ, ఇతర ప్రాంతాలలోనూ తీవ్ర పోరాటాలలోనూ ఆయన వీరోచితంగా పాల్గొన్నారని ముఖ్యమంత్రి జోహార్లర్పించారు.

శ్రీ సుబ్బాతాతరాజుకూడా స్వాతంత్ర్యోద్యమంలో ధైర్యంగా పాల్గొన్నారనీ, త్యాగధనుడనీ, అసికూడా పొగుట్టుకున్న మహా వ్యక్తిఅనీ సభాధ్యక్షుడు శ్లాఘించారు.

ప్రతికూలపక్షం నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అల్లూరి, సుబ్బాతాతరాజుగార్లతో తమకు 1930 నుంచీ పరిచయం కలదనీ, అనేక ఉద్యమాలలో సహచరులుగా పనిచేసిన ఈ యిరువురూ మరణించటం దురదృష్టమనీ అన్నారు. కమ్యూనిస్టుపార్టీ తరపున వారికి జోహార్లర్పించారు.

జాతీయ ప్రజాస్వామ్య పక్షం నాయకుడు తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, అల్లూరి రాజకీయ భేదాలు ఎన్నివున్నా అన్నిపక్షాలవారితో సన్నిహితంగా వుండేవారనీ స్నేహపాత్రుడనీ, త్యాగధనుడనీ అన్నారు. శ్రీ సుబ్బాతాతరాజు ఒక మహావీరుడు' అని ఆయన వర్ణించారు.

స్వతంత్రపార్టీ నాయకుడు గొతులచ్చన్న, 1932 నుంచీ తమకు ఈ యిరువురితో పరిచయం వున్నదనీ, వారి సాహచర్యం ఎంతో ఉదాత్తమైనదనీ అన్నారు.

శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు ప్రసంగిస్తూ, 'ఆయనకు ఆయనే సాటి' అని అల్లూరి ధైర్యసాహసాలను వర్ణించారు. 'ఈనాడు మనలో చాలామందిమి ఇక్కడ ఈ సభలో వున్నామంటే అందుకు అల్లూరి పాత్ర ఎంతోవుంది' అన్నారు.

సర్వశ్రీ వానాలం గోపాలకృష్ణయ్య బాలిరెడ్డి, రామగోపాలరెడ్డి ప్రభృతులు ప్రసంగించిన పిమ్మట సంతాప తీర్మానం ఆమోదించబడింది. సభ్యులు లేచినిలబడి, రెండునిమిషాలు మౌనము పాటించి, కీర్తిశేషులకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్ర రాజకీయరంగంలో అసహాయ శూరుడు

కీ॥ శే॥ అల్లూరికి రాష్ట్ర శాసనసభ జోహార్లు : సుబ్బాతాతరాజు మృతికి సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవం 11 : ఆంధ్ర రాజకీయరంగములో మూడు దశాబ్దాలపాటు అసహాయ శూరుడుగా వెలుగొందిన అల్లూరి సత్యనారాయణరాజు, పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ నాయకుడు భూపతిరాజు సుబ్బాతాతరాజుగార్ల అస్తమయానికి శాసనసభ నేడు గాఢ సంతాపాన్ని వెలిపుచ్చుతూ తీర్మానించింది. మృతవీరుల కుటుంబాలకు సానుభూతిని ప్రకటించింది.

సభాపతి బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానము వహించివుండగా ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి లేచి, ఈ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు 30 ఏండ్లు ఆంధ్ర రాజకీయరంగములో పనిచేశారనీ, మంత్రిగాకూడా వున్నారనీ, అన్ని స్వాతంత్ర్య పోరాటాలలోనూ ఆయన వీరోచితంగా పాల్గొన్నారనీ ముఖ్యమంత్రి జోహార్లర్పించారు.

శ్రీ సుబ్బాతాతరాజుకూడా స్వాతంత్ర్యోద్యమంలో ధైర్యంగా పాల్గొన్నారనీ, త్యాగధనుడనీ, అసికూడా పొగొట్టుకున్న మహా వ్యక్తిఅనీ సభాధ్యక్షుడు శ్లాఘించారు.

ప్రతికూలపక్షం నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అల్లూరి, సుబ్బాతాతరాజుగార్లతో తమకు 1930 నుంచీ పరిచయం కలదనీ, అనేక ఉద్యమాలలో సహచరులుగా పనిచేసిన ఈ యిరువురూ మరణించటం దురదృష్టమనీ అన్నారు. కమ్యూనిస్టుపార్టీ తరపున వారికి జోహార్లర్పించారు.

జాతీయ ప్రజాస్వామ్య పక్షం నాయకుడు తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, అల్లూరి రాజకీయ భేదాలు ఎన్నివున్నా అన్నిపక్షాలవారితో సన్నిహితంగా వుండేవారనీ స్నేహపాత్రుడనీ, త్యాగధనుడనీ అన్నారు. శ్రీ సుబ్బాతాతరాజు ఒక మహావీరుడు' అని ఆయన వర్ణించారు.

స్వతంత్రపార్టీ నాయకుడు గొతులచ్చన్న, 1932 నుంచీ తమకు ఈ యిరువురితో పరిచయం వున్నదనీ, వారి సాహచర్యం ఎంతో ఉదాత్తమైనదనీ అన్నారు.

శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు ప్రసంగిస్తూ, 'ఆయనకు ఆయనే సాటి' అని అల్లూరి ధైర్యసాహసాలను వర్ణించారు. 'ఈనాడు మనలో చాలామందిమి ఇక్కడ ఈ సభలో వున్నామంటే అందుకు అల్లూరి పాత్ర ఎంతోవుంది' అన్నారు.

సర్వశ్రీ వానాలం గోపాలకృష్ణయ్య బాలిరెడ్డి, రామగోపాలరెడ్డి ప్రభృతులు ప్రసంగించిన పిమ్మట సంతాప తీర్మానం ఆమోదించబడింది. సభ్యులు లేచినిలబడి, రెండునిమిషాలు మౌనము పాటించి, కీర్తిశేషులకు శ్రద్ధాంజలి ఘటించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు :

రాజధానిలో అధ్యాపకులకు "బస్సు కన్సెషన్‌లు"

ప్రభుత్వ ఆలోచన: చేనేత పరిస్థితిపై పరిశ్రమల మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 11: జంటనగరాలలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకుకూడా "బస్సు కన్సెషన్లు" విస్తరించడాన్ని గూర్చి సమష్టి సలహాసంఘం చేసిన సిఫారసు ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభలో ప్రకటించారు.

శ్రీ రాజమల్లు వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడిచేశారు. శ్రీ పర్వేశ్వరరావు వేసినప్రశ్నకు సమాధానం ఇస్తూ, కాళేశ్వరరావు సంఘం తయారుచేసిన సాంకేతికపరిజ్ఞాన సంవర్ధనాలను ప్రభుత్వం తాలూకా, బ్లాక్ ఉద్యోగులకు, విభాగశాఖల అధినేతలకు, ఆపదాలను ఉపయోగంలో పెట్టేనిమిత్తం అందజేసేందని, శాసనసభ్యులకు సరఫరా చేసేందుకు 2 వేల ప్రతులను ప్రభుత్వం సిద్ధం చేయిస్తున్నదని గూడా ముఖ్యమంత్రి చెప్పారు.

స్వర్ణకారులకు సహాయం

స్వర్ణకారులపునరావాసకార్యక్రమాలగూర్చి శ్రీ రాజమల్లు, మరికొందరు వేసిన ప్రశ్నలకు సమాధానంగా పరిశ్రమలమంత్రి డా. లక్ష్మీనరసయ్య ఇట్లా చెప్పారు. "స్వర్ణకారులకు సహాయం చెయ్యడంకోసం "ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార పునరావాస సంఘం" అంటూ ఒకటి ఏర్పాటు చేయబడింది. దీనిని కార్మికమంత్రి అధ్యక్షులు. ఈ సంఘం సిఫార్సులను అనుసరించి నిరుద్యోగులైన స్వర్ణకారులకు ప్రభుత్వోద్యోగాలలో ఖాళీలువస్తే ఆ ఉద్యోగాలు ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వెనకబడిన తరగతుల వారికి ఈ విషయంలో ఇస్తున్నటువంటి సౌకర్యాలే. స్వర్ణకారులకుగూడా సమకూర్చవలసిందని ప్రభుత్వం ఆదేశించింది.

"ఆ తేగాక స్వర్ణకారుల పునరావాసంకోసం 35 లక్షల రూపాయలు ఖర్చుకాగల కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. వారు 15 లక్షలరూపాయల కార్యక్రమాలను మంజూరుచేశారు.

చేనేత పరిశ్రమ

రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు ప్రభుత్వం చేస్తున్న సహాయాన్నిగూర్చి శ్రీ వీరభద్రగౌడ పరిశ్రమల మంత్రిని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు సమాధానంచెబుతూ 1961-62లో ఈ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం 69 లక్షల 16 వేలు ఖర్చుపెట్టిందని, 1962-63 లో 55 లక్షల 38 వేలు ఖర్చుపెట్టిందని డా. లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

ఈ సందర్భంలో వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానంఇస్తూ ఆయన ఇట్లా అన్నారు : రాష్ట్రంలో 2407 మరమగ్గాలు వున్నాయి. ఇవి అన్నీ ప్రైవేటు రంగంలోనే వున్నాయి. నేతే సహకార సంఘాలలో లేవు. కేంద్ర ప్రభుత్వం అయితే మరమగ్గాలను ప్రవేశపెట్టాలంటున్నా, రాష్ట్రం చేనేత సహకార సంఘాలలో మరమగ్గాలను ప్రవేశపెట్టవద్దని అన్నారు. వారి సలహాను అనుసరించి చేనేత సహకారరంగంలో ఈ మరమగ్గాలను ప్రవేశపెట్టరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది.

"రాష్ట్రంలో 4 లక్షల 50 వేలమగ్గాలు వున్నాయి. వీటిమీద 33 కోట్ల గజాల వస్త్రం తయారవుతున్నది. ఇందులో నాలుగో వంతు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయబడుతున్నది.

"చేనేత సహకార సంఘాలవద్ద మురికి పోయిన వస్త్రం నిడుదల ఆయ్యే నిమిత్తం 'ఎకనమిక్స్' సంఘాలకు అల్పవాడి బుడాలను సమకూరుస్తున్నది.

ప్రజాస్వామ్యంలో పురపాలకులబాధ్యతలు

ప్రజలవిశ్వాసం చెడకుండా నడుచుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 11 :

ప్రజాస్వామ్యంలో ప్రజలకున్న విశ్వాసం దెబ్బతినకుండా నడుచుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నిన్న పురపాలకాధికారులకు విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘాధ్యక్షులు, కమీషనర్లు, ఆరోగ్యాధికారులు, ఇంజనీర్లు, పట్టణ ప్రణాళికాధికారులు సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలి, ఆంధ్ర పురపాలక కమీషనర్ల సంఘంవారి సమష్టి ఆధ్వర్యానలో సమావేశం జరుపబడింది.

శ్రీ సంజీవరెడ్డి పురపాలక సంఘాలను రద్దుచేయటం గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి అటువంటిపని చేయటం సరదాకాదని ప్రజలకు పురపాలక సంఘంలో విశ్వాసం లేకుండాపోయి వారంతా వికర్షిణంగా కోరినప్పుడే అటువంటి చర్య తీసుకుంటున్నామని తెల్పారు.

ప్రజాస్వామిక సామ్యవాదం దేశంఆశిస్తున్న లక్ష్యమని, వ్యక్తి స్వేచ్ఛను కాపాడుతూసామ్యవాద సమాజాన్ని సృష్టించటమే ఈ లక్ష్యమని ఆయన చెప్పారు.

పురపాలకశాఖామంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

పురపాలకాధ్యక్షులు ఎటువంటి మొహమాటాలు, ప్రభావాలకు లొంగకుండా పని చేసుకుపోవాలని, కమీషనర్ల పనిలో జోక్యం కల్గించుకోరాదని ముఖ్యమంత్రి సూచించారు. కమీషనర్లు నిష్పాక్షికంగా పనిచేయాలని, అలా చేయకపోయితే పురపాలక సంఘాలోల్లో ఘర్షణలు చెలరేగి పని తగ్గిపోతుందని ఆయన అన్నారు. అధ్యక్షులు, కమీషనర్ల మధ్య మంచి సామరస్యం ఉండాలని ఆయన సూచించారు.

నిశితంగా పరిశీలించిన పిమ్మట రాష్ట్రప్రభుత్వం పురపాలక సంఘాలు, అధ్యక్షులకు ఎక్కువ అధికారాలనిచ్చే సంబంధ పురపాలక సంఘాల శాసనాన్ని ఆమోదించిందని, అందుకు సంబంధించిన బిల్లును మరికొంత పరిశీలన చేయటానికి నిర్ణయ సంఘానికి సమర్పించబడుతుందని ఆయన తెల్పారు.

ప్రభుత్వ సహకారానికి ఎదురు చూడకుండా తమ ఆదాయాలను పెంచుకోవటానికి పురపాలక సంఘాలు కృషి చేయాలని ఆయన కోరారు.

స్థానిక స్వయంపరిపాలన, ఆరోగ్యశాఖల కృషిని అత్యున్నతంగా సమన్వయపరిచే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పడి చేశారు.

20 సంవత్సరాలకుపైగా పురపాలకాధ్యక్షులుగా పనిచేసిన పురపాలకాధ్యక్షులమండలి స్థాపకుడు, అధ్యక్షుడు, సీటిపాయదల విద్యుచ్ఛక్తిశాఖామంత్రి అయిన శ్రీ ఏం. పి. సుబ్బారెడ్డి ఛాయాచిత్రాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంలో శ్రీ ఏ. సీ. కి జోహార్లర్పించారు.

శ్రీ అంపాటి పురపాలకాధ్యక్షులమండలి కార్యదర్శి శ్రీ కె. ఎలీంచారావు రచించిన కరపత్రాలను విడుదల చేశారు.

మండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. ఎం. రామారావు, కమీషనర్ల సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎస్. వాసుదేవన్ ప్రసంగించారు.

అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నికకు సూచన

అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైన పురపాలక సంఘాలకు రు 25,000 ం బోనస్‌ను యివ్వాలని మండలి రాష్ట్రప్రభుత్వానికి సూచించింది. ఏకగ్రీవ ఎన్నిక జరగటానికి ప్రోత్సాహకరంగా ఈ చర్య తీసుకోవాలని మండలి కోరింది. ఎరువులు, కుళాయిగొట్టాలు మున్నగువాటిని కొనటానికి ఆర్థిక సహాయం యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ ఎం. రామారావు, శ్రీ కె. వరసింహారావు లదితర కార్యవర్గం సభ్యులను ఈ సారి వ్యవధికూడా తిరిగి ఎన్నుకున్నారు.

ప్రణాళికపై ప్రాజెక్టు నివేదికల అమలు

రాష్ట్రాల ప్రాలుమాలిక: కార్యదర్శుల సభలో శ్రీ త్రివేది విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 10 : ప్రణాళికాప్రాజెక్టుసంఘాల నివేదికలను రాష్ట్రాలు సరిగా అమలుజరపడం లేదని, వాటిని రాష్ట్రప్రభుత్వాలు సమర్థంగా అమలుజరపవలసివున్నదని ప్రణాళికాసంఘం తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ సి. ఎం. త్రివేది నేడు రాష్ట్ర ప్రణాళికా శాఖల కార్యదర్శులసమావేశంలో హెచ్చరించారు.

ప్రణాళికాశాఖల కార్యదర్శులు నేడుఇప్పటి సమావేశమై జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయాలను, సిఫార్సులను అమలు జరపడానికి ఏమిచేస్తే బాగుంటుందోచర్చించారు. ఈసమావేశం ప్రణాళికాసంఘం తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ సి. ఎం. త్రివేది అధ్యక్షతను జరిగింది.

ఈ సందర్భంలో వీరు 1964-65 సంవత్సరం ప్రణాళికల నిర్మాణాన్నిగూర్చి, నాల్గవ పంచవర్ష ప్రణాళిక వ్యవహారాలను గూర్చి గూడా చర్చించారు.

వచ్చే సంవత్సరానికి ప్రణాళికలను రచించడంలో, తృతీయ ప్రణాళికలో మిగిలివున్న కాలంలో సాధించవలసివున్న లక్ష్యాలను, ప్రమాణాలను, మనస్సులో పెట్టుకొని పని చెయ్యాలని, దేశం ఆర్థికస్వావలంబనకై ఈ మిగిలిన భాగం అమలుయిక్క ప్రభావం స్పష్టంగా కన్పించేట్లు మాడవలసి వుంటుందని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో పరిపాలనాయంత్రాంగాన్ని పటిష్టం చేయవలసి వుంటుందని వీరు భావించారు.

సాంకేతిక విభాగాలలోను, పరిపాలనా విభాగాలలోను పనిచేస్తున్న సిబ్బందిని తరచు బదిలీచేస్తూ వుండేపద్ధతికి స్వస్తి చెప్పడం అవసరమని గూడా వీరు అనుకున్నారు. ఈ బదిలీలు ఎంత కనిష్ఠపరిమితిలో జరిగితే అంత మంచిదని వారికి అప్పగించిన పనులలో ఫలితాలను చూపించాలంటే, ఆ స్థానాలలోల ప్రదేశాలలో ఎక్కువకాలం వారు వుండటం అవసరమనికూడా వీరు తేల్చారు.

నాల్గవ ప్రణాళిక సంబంధించిన ప్రాథమిక నివేదికను ప్రణాళికా సంఘంవారు 1964 ఏప్రిల్ లోపుగా సిద్ధంచేస్తారు. దానిపై ఏప్రిల్–మే నెలలో జాతీయ అభివృద్ధి మండలి చర్చలు జరుగుతాయి. 1964 ఆగస్టు–సెప్టెంబర్‌లో సాంకేతిక స్థాయిలోను, అధికారుల స్థాయిలోను దానిపై చర్చలు కొనసాగుతాయి.

1966 జనవరి – ఫిబ్రవరి ప్రాంతంలో ఆ నివేదికయొక్క నికరపాఠం జాతీయ అభివృద్ధిమండలికి సమర్పించబడుతుంది.

మద్రాసునగరంలో ఊరేగింపులపై నిషేధం

మదరాసు, నవంబర్ 11: నగరంలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నవంబర్ 12–13 అర్ధరాత్రినుంచి ఒక మాసంలోజరిపేటు నిషేధించబడ్డాయి.

ద్రవిడ మున్నేట్ర కజగం తలపెట్టిన హిందీ వ్యతిరేక దినం సందర్భంలో కజగం జరుపదలచిన సభలు, సమావేశాలు, ఊరేగింపుల దృష్ట్యా శాంతిభద్రతలను కాపాడవలసిన అవసరం ముష్టంగుండ్లు నగర పోలీసుమట్టంలోని 41 వ నెంబరుగ్రామం ఈ నిషేధాన్ని విధిస్తున్నట్లు పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు.

నవంబర్ 19 నుంచి నెల రోజులలో నగరంలోని కేంద్రప్రభుత్వ కార్యాలయాలముందు, రాజ్యాంగంలో భాషకు సంబంధించిన 17 వ ప్రకరణను బహిరంగప్రదేశాలలో ఉల్లంఘించేయాలని డి. ఎం. కె. సభ్యులు యిటీవలనుండి నిర్ణయించివున్నారు.



రాయదుర్గము మునిసిపాలిటీ

సవరించబడిన ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టము యొక్క 78 వ సెక్షన్ ననుసరించి ప్రకటన.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టము 368 (3) సెక్షన్ ననుసరించి మునిసిపల్ కౌన్సిల్ యొక్క అధికారములు చెలాయించుచూ, మరియు 7-11-63 తేదిగల కౌన్సిల్ తీర్మానము నవంబరు 6 మేరకు మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గారిచే ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క 78వ సెక్షన్ ననుసరించి 1-10-1963 నుండి రాయదుర్గము మునిసిపాలిటీలో యీ దిగువ పేర్కొనిన పన్నులు విధింపదలచియున్నారు.

ఈ ప్రకటన ప్రచురణకరచిన తేదిలగాయితు ముప్పది రోజులలోగా యీ పన్నుల విధింపు విషయమై వచ్చిన ఆక్షేపణలు, స్పెషల్ ఆఫీసరుగారిచే ఆలోచింపబడును.

(ఎ) ప్రాపర్టి ట్యాక్సు (ఆస్తి పన్ను)

(1) మునిసిపల్ లిమిట్సులోనున్న అన్ని బిల్డింగులపైన మరియు బిల్డింగులచే ఆక్రమించబడిన లేక ఆనుకొనియున్న మరియు చేర్చబడియున్న స్థలములపై నిన్న ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క 81 (1) సెక్షన్ ప్రకారము సంవత్సరమునారి విలువపై అర్ధ సంవత్సరపు పన్నులు విధింపబడును. ఈ దిగువ భాగములుకల (Components) ఆస్తి పన్ను వాటికి ఎదురుగా చూపబడిన రేట్లలో 1-10-63 తేదినుండి విధింపబడును.

	ఆస్తి పన్నుయొక్క తరగతులు	అర్ధ సం॥పు పన్నురేటు	
(ఎ)	సామాన్య వసుల నిమిత్తం పన్ను	100కి రూ. 4 (ప్రతి అర్ధ సం॥నకు పాలుకు ఆదాయము పైన)	ఆస్తి పన్నుపై ప్రతి ఒకరూ॥కు 0-04 న.పై. లు చొప్పున గ్రంథాలయపు పన్ను (సెస్సు) చేర్చబడును.
(బి)	స్కావెంజింగ్ పన్ను	-డిటో-1-50 -డిటో-	
(సి)	లైటింగ్	-డిటో-1-00 -డిటో-	
(డి)	నీటి మరియు డ్రయినేజి పన్ను	-డిటో-1-50 -డిటో- (యిందులోవాటర్ వర్కులకు 2/3 వంతు)	

(ii) ప్రత్యేకముగా వ్యవసాయమునకు వుపయోగించబడక యున్నటువంటిన్ని బిల్డింగులచే ఆక్రమించబడక, లేక ఆనుకొనియుండక మరియు చేరికగాయుండక యున్నటువంటిన్ని స్థలములపై మూలధనపు కిమ్మత్తుపై ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క 81 (3) సెక్షన్ ననుసరించి 100 కి యీ దిగువ పేర్కొన్నవకారము అర్ధ సంవత్సరమునకు యీ దిగువ భాగములుగల పన్ను 1-10-63వ తేదినుండి విధింపబడును.

పన్నుల వివరము	అర్ధ సం॥నకు రేటు	
(ఎ) సామాన్య వసుల నిమిత్తం పన్ను	అర్ధ సం॥నకు మూలధనపు కిమ్మత్తులు 100 కు 0-25 వరకు.	ఆస్తి పన్నుపై ప్రతిఒకరూ॥కు 0-04 న.పై లు చొప్పున గ్రంథాలయపు పన్ను (సెస్సు) చేర్చబడును.
(బి) స్కావెంజింగు పన్ను	,, 0-10 ,,	
(సి) లైటింగు పన్ను	,, 0-06 ,,	
(డి) నీటి మరియు డ్రయినేజి పన్ను	,, 0-06 ,, (యిందులో వాటర్ వర్కులకు 2/3 వంతు)	

(iii) ప్రత్యేకముగా వ్యవసాయమునకు వుపయోగించబడు అన్ని భూములపైన సంవత్సరపువారి విలువపై ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టము 81 (4) సెక్షన్ ననుసరించి యీ దిగువ నుదహరించిన రేటు ప్రకారము అర్ధ సంవత్సరము పన్ను 1-10-63 వ తేదినుండి విధింపబడును.

పన్నుయొక్క వివరము	అర్ధ సం॥ రేటు	
(1) సామాన్య వసుల నిమిత్తం పన్ను	2½%	ఆస్తి పన్నుపై ప్రతి ఒక రూ॥కు 0-04 న.పైలు చొప్పున గ్రంథాలయపు పన్ను (సెస్సు) చేర్చబడును.
(2) స్కావెంజింగ్ పన్ను	1%	
(3) లైటింగు పన్ను	½%	

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టం 83 (5) సెక్షన్ క్రింద మినహాయింపు

పై కనుపరచిన సెక్షన్ క్రింద మినహాయింపు విషయమై వుపయోగించబడిన యితర విధులకు లోబడి సంవత్సరపు వారి విలువ రూ॥ 9-00 (తొమ్మిది రూపాయలు) మించని యిండ్లపై ఆస్తిపన్ను మినహాయించబడును.

(బి) వృత్తి పన్ను :- ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క 93 వ సెక్షన్ ననుసరించి వ్యక్తులపైనను మరియు కంపెనీలపైనను యీ దిగువ పేర్కొనిన రేట్లప్రకారము అర్ధ సంవత్సరపు వృత్తిపన్ను 1-10-1963 తేది నుండి విధింపబడును.

తరగతి	అర్ధ సం॥నకు రాబడి		అర్ధ సం॥నకు పన్ను రేటు
1.	రూ. 15,000 పైన రాబడి		రూ. 125-00
2.	,, 12,000 ,,	15,000 లోపు	,, 100-00
3.	,, 9,000 ,,	12,000 ,,	,, 75-00
4.	,, 6,000 ,,	9,000 ,,	,, 50-00
5.	,, 4,800 ,,	6,000 ,,	,, 25-00
6.	,, 3,000 ,,	4,800 ,,	,, 12-00
7.	,, 1,800 ,,	3,000 ,,	,, 6-00
8.	,, 1,200 ,,	1,800 ,,	,, 4-00
9.	,, 600 ,,	1,200 ,,	,, 2-00
10.	,, 300 ,,	600 ,,	,, 1-00

(సి) వాహనములు మరియు జంతువులపైన పన్ను

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క 98 సెక్షన్ మరియు 4 వ షెడ్యూలు 20 రూలు ననుసరించి రాయదుర్గము మునిసిపాలిటీ సరిహద్దులలో వుంచబడు లేక వుపయోగించబడు అన్ని వాహనములు మరియు జంతువులపైన అర్ధ సంవత్సరమునకు యీ దిగువ పేర్కొన్న వివిధ వాహనములు, జంతువులపై వాటికి ఎదురుగా చూపబడిన రేట్లప్రకారము 1-10-1963 తేదినుండి పన్ను విధింపబడును.

వివరములు	అర్ధ సం॥మునకు పన్ను రేటు
(1) స్ప్రింగులతో గాని లేక స్ప్రింగులు లాగ వుపయోగపడే యితర వుపకరణములతో నిర్మించబడి ఒకటిగాని లేక అంతకుమించిగాని జంతువులచే లాగబడు నాలుగు చక్రముల వాహనము ఒకటికి.	రు. నా॥ 10-00
(2) — do — రెండు చక్రముల వాహనము 1 కి ...	2-00
(3) ప్రతి బైసికిలు లేక ట్రైసైకిలు 1 కి ...	1-50
(4) పిల్లల పెరాంబ్యులేటర్ లేక గోకార్టు కాకటువంటి స్ప్రింగులతో గాని లేక స్ప్రింగులాగ వుపయోగపడే ఇతర పరికరణములు కలయితర వాహనం 1 కి (రిక్షాలు యీ తరగతితోనికి వచ్చును)	3-00
(5) ప్రతి ఏనుగు 1 కి ...	12-00
(6) ప్రతి ఒంటె 1కి ...	6-00
(7) 12 పెత్తలకు తక్కువకాకటువంటి గుఱ్ఱము లేక కంచర గాడిద (Mule) 1 కి	4-00
(8) 12 పెత్తలకు తక్కువగల గుఱ్ఱము లేక కంచర గాడిద (Mule) 1 కి	1-00
(9) ప్రతి ఎద్దు లేక గిత్త 1 కి ...	0-50
(10) ప్రతి దున్నపోతు 1 కి ...	0-50
(11) ప్రతి గాడిద 1 కి ...	0-25
(12) ప్రతి కుక్క 1 కి ...	0-25
(13) ప్రతి పంది 1 కి ...	0-50
(14) ప్రతి మేక 1 కి ...	0-25

(డి) బండ్ల మీద పన్ను

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టము 105 సెక్షన్ ననుసరించి రాయదుర్గము మునిసిపాలిటీ సరిహద్దులలో వుంచబడు లేక వుపయోగించబడు బండ్లమీద యీ దిగువ కనుపరచిన రేట్లచొప్పున 1-10-1963 వ తేదినుండి పన్ను విధించబడును.

	అర్ధ సం॥మునకు
(1) మునిసిపల్ ఏరియాలో వుంచబడు లేక వుపయోగించబడు బండి 1 కి	రూ. 2-00
(2) ఇతర ప్రదేశములలో వుంచబడి మునిసిపల్ ఏరియాలో వుపయోగించబడు బండి 1 కి	రూ. 1-00

షరా :- ప్రతి బండి లేక వాహనమునకు గుర్తు వెంబడు చేయుటకుగాను లైసెన్సు బిళ్ళకు ప్రతి అర్ధ సంవత్సరమునకు రూ. 0-12 న.పైసలు రుసుము చేయబడును.

మునిసిపల్ ఆఫీసు, రాయదుర్గము
తేది 7-11-1963

(సం) వి. శ్రీపతి,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

RAILWAY SERVICE COMMISSION
CALCUTTA.

EMPLOYMENT NOTICE
No. 9/63-64

Applications are invited for the undermentioned posts:—

EASTERN RAILWAY

CATEGORY No. 70: 12 Asst. FOREMEN BRIDGES (2 Scheduled Castes & 1 Scheduled Tribe). TRAINING: 6 months on stipend Rs. 335/- plus usual allowances as per rules and on succesful completion SCALE: Rs. 335-15-485 (AS). AGE: 20 to 35 years (No relaxation for serving Railway employees). QUALIFICATION: Diploma in Mechanical Engineering with 3 years' practical experience in a recognised Workshop; or Science graduate with Diploma in Mechanical Engineering. SECURITY DEPOSIT: Rs. 100/-.

(1) Applications on the prescribed form of any of the Railway Service Commissions, duly filled in English, should reach the Secretary, Railway Service Commission, Calcutta-14, before 5-30 P.M. on 7-12-63. Candidates should superscribe the name of the post and category No. for which they are applying, on the envelope containing their applications. Applications from persons already in Government service, permanent or temporary, sent through proper channel must reach the Commission within the closing date (i. e. 7-12-63) If they apprehend delay in routing their applications through their departments, they may send applications direct but they will be admitted to the Written test/interview only on production of a "No Objection Certificate" from their employers. (2) Applications not correctly filled in all respects and not accompanied by attested true copies (showing designation and bearing the Office Stamps of the attesting authority) of the certificates in support of age, qualifications, experience, mark sheets of all examinations passed etc., as stated in the applications, are liable to be rejected. (3) Upper age limits (all age limits must be satisfied on 1-12-63) relaxable (a) by 5 years for Scheduled Caste/Scheduled Tribe candidates and candidates of the former French settlements in India, educated through French medium, (b) Upto 40 years (except where otherwise specified) for bonafide Refugee from Pakistan and unliberated areas of Jammu & Kashmir (certificates from the Central or State Governments, or from the Officers appointed for the purpose will only be valid) and Reservists, (c) By 3 years in the case of Indian Citizens repatriated from Ceylon and for residents of the former Portugueese territories of Goa, Daman & Diu in India, (d) For War service candidates, upto the extent of War service and subsequent Military service, (e) For serving Class III and Class IV Railway employees (excluding Casual labourers) to the extent of regular service subject to a maximum of 3 & 10 years respectively. (4) A passport size RECENT photograph must be pasted on the righthand side bottom corner of page 1 of the application form. (5) Application form is obtainable from important Railway stations on payment of Rs. 2/- (0.50 nP for bonafide Refugees, Scheduled Castes and Scheduled Tribes) It can also be had by Registered Post on remittance of Rs. 2-90 nP by Money Order only, (Rs. 1-40 nP for 0.50 nP form), to the Secretary, Railway Service Commission, Calcutta-14. Remitter must fnrnish his complete address on Money Order coupon in bold letters. The Commission do not, however, accept any responsibility for delay in receipt of application form by the applicant. (Note:— Old application form purchased prior to 2-8-63 will be considered provided the applicant remits the difference in price of the old and new forms by a Crossed Postal Order drawn in favour of the Secretary, Railway Service Commission, Calcutta-14. The Crossed Postal Order must be sent along with the application form as one of the enclosures). (6) A self—addressed 0-15 nP stamped envelope should be sent with the application for despatching the results of the selection. Postal stamp should not be affixed on the printed card, if any, attached to the application form. In the case of Hindi speaking areas, the address on the envelopes maybe written in Hindi. (7) In the case of Scheduled Castes/Scheduled Tribes, qualifications are relaxable at Commission's discretion. (8) For distances above 24 K. M. free passes will be issued to Scheduled Caste & Scheduled Tribe candidates for journeys to appear in the examination/interview and back to all candidates having Technical Diplomas for category No. 70 (9) In addition to pay in the scales indicated against each category of posts, candidates will be entitled to Dearness, House Rent and Compensatory allowances, free medical attendance and Railway Passes etc., as admissible under the rules. (10) Candidates will be required to appear in Written test/Practical test followed by interview. (11) A candidate selected as a Trainee or Apprentice will have to execute, with one Surety, a Bond to serve the Railway for at least five years after successful completion of training, failing which he will be liable to refund the cost of training (12½% of stipend or pay and allowances) and all money paid to him durnig training.

---

* వర్గ ప్రకటనలు *

టెండరు నోటీసు

కర్నూలు జిల్లా పరిషత్

సీలు వేసిన టెండరు ఫారములు రిజిస్టరు కంట్రాక్టరులవల్ల ఇన్‌చార్జి యెగ్జిక్యూటివ్ యింజనీరుగారు తీసికొందురు. పై ఫారములు 2-12-1963 వ తేది సా॥ 4 గంటల వరకు తీసికొనబడును. సదరు టెండరులు ఎ. బి. సి. పైపుల బిల్డింగులు జిల్లా పరిషత్తు సిబ్బంది నివసించుటకుగాను కట్టవలయును. పూర్తి వివరములు టెండరు షెడ్యూలు ఫారముల గురించి ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి ద్వారా 25-11-63 తేది నుండి 1-12-63 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో తెలిసికొనవచ్చును. ప్రతియొక్క టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 10-30. లు (సేల్సుటాక్సుతో సహా)

(సం) హెచ్. హనుమేశ,
ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
జిల్లా పరిషత్, కర్నూలు.

టెండరు నోటీసు

విశాఖపట్నం మ్యునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీకి చెందిన పబ్లిక్ హెల్తు లారీలు, ఎ. డి. వి. బండ్లకు క్రింది కొలతలు గల పైపర్లు, ట్యూబులు సప్లయికి సంస్థలు మరియు వినరైన కంట్రాక్టర్లవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు కమిషనరు లేక వారి ప్రతినిధి చేత తేది 19-11-63 సా॥ 3 గంటల వరకు వారి ఆఫీసువద్ద అందుకొనబడి వాటిని ఆదేరోజు హాజరగు టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల యెదుట సా॥ 4 గంటలకు తెరువబడును. ప్రతి టెండరుతోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నము వారి క్రాస్డ్ డిమాండు డ్రాఫ్టుగాని లేక రొఖముగ మునిసిపల్ ట్రెజరీలో రు. 500/- చెల్లించి పొందిన రసీదుగాని బయానాక్రింద టెండరు వెంట పంపవలెను.

కోరబడిన ఎర్రెస్టు సొమ్ము డిపాజిట్టును జతపర్చని టెండర్లు నిరాకరించబడును. పైపర్లు ట్యూబుల సుమారువిలువ 7500 రూపాయలు. వీటిని టెండర్లు అంగీకరించిన తేదీనుండి 15 రోజులలోగా సప్లయిచేయవలెను

వ. నెం.	పైపర్లు పేరు వివరం లేక చక్రము	కావలసిన పరిమాణము
1.	750 20 (34 × 7) లారీ పైపర్లు	నాల్గు (4)
2.	700.20 (32 × 6) లారీ పైపర్లు	పన్నెండు (12)
3.	లాకింగులతో డిమ్కులు (34 × 7)	ఆరు (6)
4.	డిటో (32 × 6)	ఆరు (6)
5.	ఎ. డి. వి. పైపర్లు 500.19	ఇరవై అయిదు (25)
6.	డిమ్కులు లేక రిమ్ములు 500.19	ఆరు (6)

విశాఖపట్నం, 4-10-63. } (సం) బి. రవీంద్రనాథ్, మునిసిపల్ కమీషనరు.

SGI

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్ట్రాండ్ రోడ్, 4 వ అంతస్తు, దిన్‌షాహౌస్, బాంబే-1.
బ్రాంచి ఆఫీసు/మద్రాస్

t.s.s. **'స్టేట్ ఆఫ్ మద్రాస్'**

పైనౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్వెటన్‌హాం మరియు పినాంగులనుండి నాగపట్టణమునకు **14-11-63** ఉ॥ 7 గం॥ లకు మద్రాసునకు **15-11-63** ఉ॥ 7 గం॥ లకు వచ్చిచేరును. నౌక రేవు చేరగనే మద్రాసు ప్రయాణీకులు నార్త్‌వేరో దింపబడుదురు.

ఏజెంట్లు:
తే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 11: శ్రీ కొత్తూరు సీతయ్యగారు, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

వరంగల్ నూనెగింజ

1. సన్నబియ్యం	68/80
2. దొడ్డబియ్యం	56/58
3. అక్కుళ్ళబియ్యం	57/64
4. నంబరు 19 బియ్యం	57/60
5. గొట్టిబియ్యం	52/54
11. తెల్ల జొన్నలు	42/48
12. చాప్తి జొన్నలు	30/37
13. పప్పు జొన్నలు	31/33
14. పసుపు	153/157
15. కందులు	64/72
16. ఎర్రకందులు	57/64
17. పెసలు	44/52.50
18. మినుములు	58/64
20. శనగలు	51/53
21. ఉలవలు	28/29
22. బెల్లము	68/95
23. మిర్చి	84/250
24. చింతపండు	45/75
25. ఉరి గడ్డ	19/26
26. గోధుమలు	55/64
27. ఎర్రగోధుమలు	48/50
28. కుక్క గోధుమలు	54/55
29. కుసుమలు	43/46
30. నువ్వులు	83/110
31. ఇతాతి వలుకు చిన్నవి	60/70
32. ఇతాతి పప్పు పెద్దది	105/115
33. ఆముదాలు	59/60
34. నత్తి గింజలు	32/34
35. మామిడి	16.50
36. పెద్ద కందిపప్పు	92/95
37. చిన్న కందిపప్పు	80/28
38. పెసరపప్పు	80/84
39. శనగ పప్పు	64/66
40. నీస పప్పు	57/63
41. మినుపప్పు	80/81
42. అంబ పప్పు	58.00
43. ధనియాలు	82/85
44. ఇలాతాయి	54/60

వెండిమార్కెట్

హైదరాబాద్, నవంబర్ 11: ముత్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 235-00
2. వెండి 10 గ్రాములు రు. 2-40

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, నవంబర్ 11:

వెండి కిలోగ్రాం	రు. 238.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లు)	రు. 2.40

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగినద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడిరు 167.00

వేరుశనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం

బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు పంట	67-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రా)

క్విలన్ యం. యస్.	రు. 52-00
ఆలోన్	రు. 51.00
రాజా	రు. 51.00

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు వారి కార్యాలయము
సోమాజిగూడ, హైదరాబాద్

స్వాధీనపర్చుకొనబడిన వాడుక సామగ్రి చిల్లర అమ్మకము

పౌంటెన్ కలములు, వాచీలు, చీట్లు పేకలు, పెన్సిళ్ళు, వాచీ పట్టీలు, బ్లేడ్లు, మెకానికల్ లైటర్లు, సిగరెట్లు వగైరాలవంటి స్వాధీనపర్చుకొనబడిన సామగ్రిని వాడుకదార్లకు నరసరి హైదరాబాదు, సోమాజిగూడయందలి సెంట్రల్ ఎక్సైజు చిల్లర విక్రయపు షాపునందు 1963 నవంబరు 12, 13 తేదీలలోను మరియు మరల 1963 నవంబరు 18 తేదీన ప్రారంభించి, అటుపైన యీ సరుకులు పూర్తి అగు వరకు గాని లేక ఇందుకు భిన్నముగా మరల ఉత్తరువులు యిచ్చువరకు ప్రతిదినము మధ్యాహ్నం 2 గంటలనుండి సా॥ 5 గంటలవరకు విక్రయింపబడును. ఈ చిల్లర విక్రయ షాపులో పై సామగ్రులు అమ్మకమునకు లభించినవెంటనే అమ్మకమునకు పెట్టబడును. విక్రయమునకు చూపబడే సామగ్రియొక్క పట్టీ పై ఆఫీసు నుండి పొందవచ్చును.

ఈ షాపునకు ప్రవేశములు పాసెస్ మీద అనుమతింపబడును. ఈ పాసులను పై ఆఫీసుయొక్క సూపరింటెండెంటు ఆఫ్ ఎక్సైజు (ప్రివెంటివ్) వారినుండి, చిల్లర విక్రయము జరుపబడు దినము అన్నింటిలో పని గంటలలో జారీ చేయబడును. అమ్మకమునకు చూపబడు సరకుల నమునసరించి, యీ పాసుల జారీ పరిమితము చేయబడును. వానిని యితరులకు మార్చరాదు. దరఖాస్తుపై పాసులు జారీచేయబడును. అమ్మబడే సరుకులు యీ క్రింది షరతులకు తోబడి అమ్మబడును.

(ఎ) అమ్మబడే సరకుల యొక్క శ్రేష్ఠత, నాణ్యత విషయములో సెంట్రల్ ఎక్సైజు డిపార్టుమెంటు యెట్టి బాధ్యత వహించదు.
(బి) ఈ సామగ్రి తడిపి, అమ్మజూపే స్థలములో చిల్లర విక్రయము వేళలయందే అనుమతింపబడును.
(సి) ఒకవ్యక్తి ఒకసమయానాలో ఒకవస్తువునేంచుకొనవలెను(అనగా) ఒక వాచీ,ఒక కలం...
(డి) సరుకులు నిర్ణీత ధరకే విక్రయింపబడును.
(ఇ) అదనముగా వున్నచో అమ్మకపు పన్ను విధింపబడును.
(ఎఫ్) ఒక దఫా విక్రయించిన సరుకు మరల వాపసు తీసికొనబడదు.
(జి) పై ఆఫీసు అసిస్టెంటు కలెక్టరు (టెక్నికల్) వారు, పై చిల్లర విక్రయపు షాపులోనికి అనుమతించే అధికారము రిజర్వు చేసికొనియున్నారు. గుంపులు జాస్తిగా నున్నను, ప్రవర్తన సరిగా లేకున్నను, ప్రవేశము క్రమపర్చబడును.
(హెచ్) నిజమైన వాడుకదార్లకు మాత్రమే చిల్లరగా స్వాధీనపర్చుకోబడిన సామగ్రి అమ్మబడును.
(ఐ) ఒక దఫా కొన్న సరకులు, యితరులకు మార్చరాదు, లేక విక్రయింపరాదు.

DA XVIII (232)/63

పుల్లేటికుర్రు పంచాయితీ సమితి
టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు తూర్పు గోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా, పుల్లేటికుర్రు పంచాయితీ సమితి బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు వారిచే 22-11-1963 తేదీ సాయంత్రము 3 గంటల వరకు తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (Executive Engineer) గారిచే రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లవద్ద నుండి టెండరు డిపాజిట్టు చెల్లించిన సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరు డిపాజిట్టు సొమ్ము కొత్తపేట సబ్ ట్రెజరీలో రు. 500/- చెల్లించి పొందిన రసీదుగాని బయానాక్రింద టెండరు వెంట పంపవలెను.

కోరబడిన ఎర్రెస్టు సొమ్ము డిపాజిట్టును జతపర్చని టెండర్లు నిరాకరించబడును. పైపర్లు ట్యూబుల సుమారువిలువ 7500 రూపాయలు. వీటిని టెండర్లు అంగీకరించిన తేదీనుండి 15 రోజులలోగా సప్లయిచేయవలెను

1.	750 20 (34 × 7) లారీ పైపర్లు	నాల్గు	(4)
2.	700.20 (32 × 6) లారీ పైపర్లు	పన్నెండు	(12)
3.	లాకింగులతో డిమ్కులు (34 × 7)	ఆరు	(6)
4.	డిటో (32 × 6)	ఆరు	(6)
5.	ఎ. డి. వి. పైపర్లు 500.19	ఇరవై అయిదు	(25)
6.	డిమ్కులు లేక రిమ్ములు 500.19	ఆరు	(6)

విశాఖపట్నం, 4-10-63. } (సం) బి. రవీంద్రనాథ్, మునిసిపల్ కమీషనరు.

త్రివర్ణం

ఆంధ్ర విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టు ఎన్నిక

గుంటూరు విద్యార్థి సత్యబాబు కెప్టెన్

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, నవంబరు 13

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 లలితా పంచనదన్ 7-30 జె. ఎస్. డొమింగో: వయొలిన్ 8-15 దేశభక్తి గీతాలు.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం 1-30 జె. ఎస్. డొమింగో: వయొలిన్ 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రసంగం 6-20 కన్నడ శ్రోతలకు 7-15 ప్రసంగం (హిందీ) 7-30 బి వరె 8-00 (విజయవాడనుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ వరె 10-05 ఫ్యామిలీగీత్ 10-15 జె. ఎస్. డొమింగో: వయొలిన్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
252.1 మీ (1190 కిలోహెర్జ్)
విశాఖపట్నం
322.6 మీటర్లు (930 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)
(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 హైదరాబాద్ ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరె 12-10 రామాయణ కథ 12-30 ఎ వరె 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 లలితా పంచనదన్ 8-00 ఎ వరె 9-15 ఢిల్లీ వరె 9-30 ఎ వరె 10-05 ఎస్. సి, సత్యనారాయణ 10-30 ఎ వరె 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయ 6-45 (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 చతురంగం 7-30 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం 8-15 (హైదరాబాద్‌నుండి రిలే).

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారత దేశం: చైనాభూతం 12-20 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 రణదుందుభి: సంగీత రూపకము 8-00 ప్రతిజ్ఞా యోగంధరాయణం (నాటిక) 8-30 ఢిల్లీ వరె 8-40 వాద్యబృందం 8-55 ఢిల్లీ వరె 9-25 మణిమాల 9-30 ఢిల్లీనుండి రిలే 10-00 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడల్‌గళో 7-00 అరుల్ వాక్కు 7-05 వాద్యసంగీతం 7-15 త. వా. 7-30 ఎస్. రాజం 8-00 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 పెణ్ణుల్లగం: స్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీత మంజరి 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 5-30 ఎస్. రవీంద్రన్: వీణ 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిది కురిప్పగళో 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 ప్రసంగం (తమిళం) 7-45 (తిరుచ్చినుండి రిలే) 8-00 ఎస్. రవీంద్రన్: వీణ 8-30 ఢిల్లీ నుండి రిలే 8-55 వాద్యసంగీతం 9-00 ముల్లిపల్లం జి. ఎస్. మోని 9-30 తమిళ నాడు జానపదగేయాలు 9-45 జి. త్యాగరాజ పిళ్ళై: నాదస్వరం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)
(211.3 మీ, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 వాద్యగోష్ఠి 7-30 మణిరి రునాడు: రూపకం 7-45 రవీంద్ర సంగీత్.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వరె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వరె.

(211.3 మీ, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం. వా. 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన. 6-35 కాబూలీవాలా 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 ముల్లిపల్లం జి. ఎస్. మోని 7-45 ప్రసంగం: కె కుటుంబరావు 8-00 (పరిజ్ఞా యోగంధరాయణం: నాటిక 8-30 రమణా కైలాసనాథన్ 8-55 ఢిల్లీ వరె 10-00 పాశ్చాత్య సంగీతం 10-30 ఆం. వా. 10-35 ప్రసార సమాప్తి.

వాషింగ్టన్, నవంబరు 11: నవంబరు 21 వ తేదీ నుంచి యిక్కడ జరుగనున్న దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ టోర్నమెంటులో పాల్గొనగల ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు ఎన్నికైనది. గుంటూరు ఏ, సి. కాలేజి విద్యార్థి శ్రీ పి. మాత్యూ సత్యబాబు కెప్ట

నాటోను అమెరికా జిల్లాపర్గాములకు

పారిస్, నవంబర్ 8: ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు ("నాటో") బదులుగా కొన్ని మూడు పార్టీల జిల్లాంత్రములు కాక మరికొన్నింటిని నిర్మించి నెట్టుకువచ్చిన అమెరికాకు నాటో పార్లమెంటు ప్రతినిధుల మహాసభ నేడిక్కడ అభ్యర్థించింది. నాటోలో విదేశాల అణ్వస్త్రాలు ఉండాలనే అమెరికా ప్రతిపాదనను జటపరిచేందుకు మహాసభ అంగీకరించలేదు.

సర్వప్రతినిధి సమావేశాలలో చివరిది నేడు జరిగింది. వోహోనో మిత్రరాజ్య సైన్య [illegible] అధ్యక్షుడు [illegible] ఆమోదించారు.

నాటోరాజ్యాలలో 14 రాజ్యాల ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఒక డేనిష్ ప్రతినిధి మాత్రం వ్యతిరేకించారు. మరి నలుగురు పాల్గొనలేదు.

ప్రధానమైన విదేశ అణ్వస్త్రదళం ఏర్పాటు చెయ్యడంకంటె అమెరికానుంచి పోలరిస్ జలాంతర్గాములు కొనుక్కు తెచ్చుకొని నాటో రక్షణ పటిమను వృద్ధిచేసుకోవాలని తాముద్దేశించినట్లు సైనికసంఘ సభ్యులు తదనంతరం మాట్లాడించారు.

"ఈ దేశములో ప్రతి స్త్రీ పురుషులు, తాము క్షయవ్యాధి పీడితులను మరువలేదని వారికి తెలియజేయు సందేశముగా తప్పక టిబి సీలు కొనండి"

రాజకుమారి అమృతకౌర్

ఈ దీపావళి శుభ సమయాన దానం చేయుటలో ఆనందం గలదు. మీ బహుమతులపైన శుభాకాంక్షలకు టిబి సీళ్లు వేసి పంపండి.

ఒక టిబి సీలు వెల 10 న.పై. మాత్రమే

సీళ్లు దొరకుచోట్లు. మద్రాసు టిబి అసోసియేషన్, హెల్త్ ఆఫీసు ఆఫీసు, రిప్సన్ బిల్డింగ్, మద్రాసు-2. టిబి అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్, బర్కట్‌పుర, హైదరాబాదు, మరియు వాని వివిధ యేజన్సీలు.

14 వ టిబి సీళ్ళ అమ్మకపు కార్యక్రమము

(ట్యూబర్‌కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీవారిచే ప్రారంభింపబడినది)

స్థలదాతలు: కొచ్చిన్ స్టేట్ పవర్ & లైట్ కార్పొరేషన్ లిమిటెడ్, మద్రాసు.

మద్రాసు ప్రభుత్వము - టెండరు నోటీసు

1964-65 సం॥మునకు మద్రాసు ప్రభుత్వమువారికి కావలసిన స్టేషనరీ సామగ్రి మరియు క్లాతింగ్ పరికరములు, సప్లయికి టెండరు:

మద్రాసు ప్రభుత్వమువారికి 1964-65 సంవత్సరమునకు యీ క్రింద తెలుపబడిన స్టేషనరీ సామగ్రియు, క్లాతింగు పరికరములున్ను సప్లయి చేయుటకు బక్కొక్క యిటెము కు తెరువేరుగా సీలు వేసిన కవర్లలో టెండర్లు దాఖలు చేయగోరడమైనది. ఈ టెండర్లను కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్, మింట్ బిల్డింగ్స్, మద్రాసు-1 వారిచేత యీ క్రింద తెలిపిన తేదీలలో సాయి 5 గంటలవరకు అందుకొనబడును.

గ్రూప్	సామగ్రి వివరము	టెండరు అందుకొనుటకు ఆఖరు తేదీ
'ఎ'	డ్రయింగు సామగ్రి	3 జనవరి 1964
'బి'	డూప్లికేటర్లు, టైపురైటర్లకు ఉపకరణములు	
'సి'	కట్లరీ (కత్తెరలు, పిన్నులు వగైరాలు)	
'డి'	వ్రాత పరికరములు	4 జనవరి 1964
'ఇ'	వివిధ రకములైన సామగ్రి	
'ఎఫ్'	సీరాలు	
'జి'	క్లాతింగ్ పరికరములు	

ఇతర వివరములు కావలసినవారు కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్, ఫస్ట్ లైన్ బీచ్, మద్రాసు-1 వారిద్వారా పొందవచ్చును.

ప్రింటింగ్ & స్టేషనరీ కంట్రోలర్ వారి ఆఫీసు, మద్రాసు-1
తేది 2-11-1963

ఎం. చంద్రశేఖరన్,
కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగు, మద్రాసు.

యు. పి. కాంగ్రెస్‌లో తిరిగి కల్లోలం

జిల్లా పరిషత్తు ఎన్నికల్లో ఉభయవర్గాల పోటీలు

లక్నో, నవంబరు 10: ఉత్తరప్రదేశ్‌లో బలియా జిల్లా పరిషత్తు అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలలో యు. పి. కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గం అభ్యర్థి శ్రీ జవహర్ సింగ్, అధికారవర్గం అభ్యర్థి శ్రీ విజయబహదూర్‌ను 26 ఓట్ల తేడాతో ఓడించిన కారణం చేత రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో తిరిగి తీవ్రమైన సంకటస్థితి ఏర్పడింది.

ఈ ఎన్నికల ఫలితాలు నేడు ప్రకటింపబడినాయి. శ్రీ జవహర్‌సింగ్‌కు 47 ఓట్లు, శ్రీ విజయబహదూర్‌కు 21 ఓట్లువచ్చాయి. బలియాజిల్లా పరిషత్తు అధ్యక్షుని ఎన్నిక రాష్ట్రకాంగ్రెస్‌లోని ఉభయవర్గాలకు ప్రతిష్టాత్మకమైనదిగా అయిపోయింది. అభ్యర్థి నిర్ణయంపై, తగాదా ఇట్లా పరిణమించింది.

నిన్న శ్రీ అల్గూరాయ్‌శాస్త్రి, యు. పి. కాంగ్రెస్ కార్యదర్శులలో ఒకరైన శ్రీ దర్బారీలాల్‌శర్మను బర్తరఫు చేయడంతో ఈ వ్యవహారం క్షుభితమైంది. శ్రీ దర్బారీలాల్ మంత్రివర్గం పక్షం పనిచేసి, శ్రీ శాస్త్రి యు. పి. కాంగ్రెస్‌కు తాత్కాలికంగా అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ప్రత్యర్థివర్గం నాయకులలో ఆయన ఒకరు.

ఇప్పుడు శ్రీ శాస్త్రి, ముఖ్యమంత్రి శ్రీమతి కృపలానీతో ఇంకో తగాదా పెట్టుకున్నారు. రాష్ట్రకాంగ్రెస్‌కు అధ్యక్షుడుగా పనిచేస్తూన్న ఆయనతో సంప్రదించకుండా శ్రీమతి కృపలానీ పార్లమెంటరీబోర్డు సమావేశాన్ని అర్థించారు. తనతో సంప్రదించకుండా, తన అనుమతి పొందకుండా, ఇట్లా ఎందుకు చేయవలసివచ్చిందో సంజాయిషీ చెప్పవలసిందిగా శ్రీ శాస్త్రి, ఇప్పుడు, శ్రీమతి కృపలానీ కోరారు.

యు. పి. లో ఇవ్వాళ్ల 20 జిల్లాల్లో పరిషదధ్యక్ష స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఇంతవరకు 13 జిల్లాల్లో ఫలితాలు ప్రకటింపబడినాయి. వీటిలో 12 ఎన్నికలలో కాంగ్రెసు గెలిచింది. ఒకస్థానంలో మాత్రం ఫైజాబాద్‌లో-స్వతంత్ర అభ్యర్థి నెగ్గాడు.

ఇదివరకే 11 స్థానాలలో కాంగ్రెసు పోటీ లేకుండా నెగ్గింది.

రోహిల్‌ఖండ్, ఆగ్రా, మీరట్ డివిజన్‌లలోని 17 జిల్లాల్లోను తర్వాత ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలకు దరఖాస్తులను నవంబరు 25 లోగా వేసుకోవలసి వుంది.

తగాదాలపై చర్చలు

ఈ లోగా రాష్ట్రకాంగ్రెసు వ్యవహారాలలో జిల్లా పరిషత్తు అధ్యక్షుల ఎన్నికలను గురించి వస్తున్న తగాదాలనుగురించి శ్రీమతి కృపలానీ నేడు శ్రీ అనిత్‌ప్రసాద్ జైన్‌ను కలుసుకొని చర్చలు సాగించారు. ఈ సందర్భంలో జైన్, రాష్ట్రకాంగ్రెసు వాదాన్ని ముఖ్యమంత్రికి ఉద్ఘాటించి చెప్పారని, పూర్వం జరిగిన నిర్ణయాల మార్పుదలకు పార్లమెంటరీబోర్డు సమావేశాన్ని అమె అర్థించడం ఉన్నదని, విశదంచేసినట్లు తెలుస్తున్నది. అంతే, శ్రీ దర్బారీలాల్ చర్యలనుగూర్చి ఏమీ మాట్లాడినట్లుగూడా తెలుస్తున్నది.

అయితే ఇప్పుడు ఈ రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఇరువర్గాలవారు, అధిష్ఠానవర్గం ప్రమేయంలేకుండా, ఈ తగాదాను పరిష్కరించుకోవాలని అనుకుంటున్నట్లు అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

ఉభయుల వాదన

లక్నో, నవంబరు 10: ఉత్తరప్రదేశ్, కాంగ్రెసుసంఘం తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ అల్గూరాయ్‌శాస్త్రి, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శులలో ఒకరైన శ్రీ దర్బారీలాల్ శర్మకు వెంటనే పదవీ విరమణ చేయవలసిందని ఆ దేశాన్ని జారీచేయడంతో ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో "క్లిష్టత" ప్రగాఢమైంది.

ఇద్దరు కాంగ్రెసువాదులు బల్లియా జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నికకు నామినేషన్‌లు దాఖల్ చేయడంతో ఈ 'క్లిష్టత' ఏర్పడింది. ఈ ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు వీరు: శ్రీ జవహర్‌సింగ్, శ్రీ విజయ బహదూర్ సింగ్. వీరిలో ఒకరు తమకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం మద్దతువుందని అంటున్నారు. మరొకరు తమకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ మద్దతు, రాష్ట్ర పార్లమెంటరీబోర్డు మద్దతువుందని చెప్పుకుంటున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య, ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌గార్లతో సంప్రతింపులు జరిపి, చివ్వేనుండి నిన్న ఉదయం ఇక్కడికి తిరిగిరాగానే శ్రీ అల్గూరాయ్‌శాస్త్రి శ్రీ శర్మకు పైలటేతాన్ని జారీచేశారు. ఆతరువాత శ్రీ శాస్త్రి బిల్లియాకు బయలుదేరివెళ్ళారు.

ప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలికాధ్యక్షుని చర్య నిబంధనావళిబద్ధమైనదికాదని, కాంగ్రెసు నిబంధనావళిలోని 20 వ అధికరణము లోని 11 వ నిబంధనక్రింద, కనీసము రెండువారాలు ముందుగా నోటీసు యివ్వనిదే ఆరోపణలకు సమాధానమిచ్చే అవకాశము యివ్వనిదే ఎలాంటి క్రమశిక్షణచర్య తీసుకోవీలులేదని శ్రీ దర్బారీలాల్‌శర్మ పత్రికా విలేఖరులకు చెప్పారు.

"ప్రధానకార్యదర్శి పదవినుండి తొలగించబడటము నాకు సంతోషమే. కాని అధికారం పొందిన వ్యక్తి వచ్చి ఏక్షణానైనా చార్జితీసుకుంటే నా ఆక్షేపణేమీవుండదు. శ్రీ శాస్త్రి వ్రాసిన లేఖలు నాకు ఇంకా అందజేయబడలేదు. ఏమైతేనేమి, ఆలేఖ నకలు పంపవలసిందని పి. సి. సి. కార్యాలయాన్ని కోరాను. దాన్ని ప్రాతిపదికగా చేసుకొనే నేను వ్యవహరిస్తున్నాను" అని శ్రీ శర్మ పత్రికావిలేఖరుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుసంఘం ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి లేఖను తీసుకోవడాన్ని శ్రీ శర్మ తప్పించారనీ, అందుచేత ఆయనకు ఆలేఖ పోస్టుద్వారా పంపబడినదని చెప్పారు.

పార్లమెంటరీబోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీకిగాని, ఇతర ఏసభ్యునికిగానీ అధికారము లేదని పార్లమెంటరీబోర్డును సమావేశపరచడం వల్ల శ్రీమతి సుచేతా కృపలానీ తమ అధికారాన్ని మించి మరొకడుగు ముందు వేసినట్లవడమేగాకుండా జమీందారీగా వ్యవహరించడమేనని, ఇది చాల అన్యాయమని, కాంగ్రెసు సంస్థలో క్రమశిక్షణారాహిత్యాన్ని కన్పించి సంస్థ ప్రతిష్ఠను తగ్గించి వేసిందని శ్రీ అల్గూరాయ్‌శాస్త్రి ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీకి వ్రాసినలేఖలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ఈనెల 6 వ తేదీన రాష్ట్ర పార్లమెంటరీబోర్డు సమావేశము జరుగలేదని, జిల్లాపరిషత్ అధ్యక్షపదవికి పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులకు సహాయం చేసే మార్గాలను రూపొందించుటకు, ఒకటి రెండుచోట్ల పరిశీలకులను నియమించే విషయము లోచించేందుకు కొద్దిమంది కాంగ్రెసువాదులు మాత్రము సమావేశమయ్యారని ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ పత్రికా విలేఖరులకు చెప్పారు.

శ్రీమతి కృపలానీ కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని తిరస్కరించారనీ, పార్లమెంటరీబోర్డు సమావేశాన్ని పిలవడంద్వారా తమ అధికారాన్ని మించి వ్యవహరించారని ప్రత్యర్థివర్గాల వారు అంటున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జైన్ తన అధికారపూర్తి అధికారాలతో వ్యవహరించే అధికారము శ్రీ అల్గూరాయ్ శాస్త్రికి వ్రాతమూలకంగా యివ్వనిదే, గనుక శ్రీ దర్బారీలాల్ శర్మ రాష్ట్రకాంగ్రెసు అధికారాన్ని సవాల్ చేసినట్లయిందని కూడా ఈ వర్గంవారు అంటున్నారు.

ఆస్ట్రియా విదేశాంగమంత్రి డాక్టర్ బ్రూనో క్రీస్కీ నవంబర్ 6-న ఢిల్లీ వచ్చి ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారిని కలుసుకున్నారు.

ఎయిడెడ్ స్కూళ్లకు సహాయం రద్దు

ప్రభుత్వం కొత్త ఉత్తర్వు: పాఠశాలల ఆందోళన

హైద్రాబాదు, నవంబరు 10 1963 అక్టోబరు 1 నుంచి అమలులోకి వచ్చేవిధంగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖవారు ఎయిడెడ్ స్కూళ్లను గూర్చి జారీచేసిన ఒకనిబంధనావళి ననుసరించి, గ్రాంటు స్కూళ్ళకు ప్రభుత్వ సహాయం పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని సికింద్రాబాదులోని ప్యాట్రిక్ హైస్కూలువారు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసిన ఒక కరపత్రంలో వెల్లడి చేయబడింది.

ఈ కరపత్రంలో ఈ స్కూలు అధికారులు ఇంకా ఇట్లా పేర్కొన్నారు: "ఈ విద్యా సంవత్సరంలోగా విద్యాశాఖవారు గనుక తమ ఈ నిర్ణయాన్ని రద్దుచేసుకోనట్లయితే, విద్యార్థులకు జీతాల విషయంలో సమకూర్చబడుతున్న సర్వమైన రాహితీలు ఆపివేయబడతాయి. ఇటువంటి స్కూళ్ళలో చదువుకోదలచుకున్నవారు ఇకనుంచి పూర్తిజీతాలు కట్టవలసి వుంటుంది.

"ప్రభుత్వం వారి ఈ ఉత్తర్వు మాకాశ్చర్యం కలిగించింది. అందువల్ల ఇకనుంచి మేము ఈ పాఠశాలను నడిపించాలంటే విద్యార్థులవలనవచ్చే జీతాలమీద ఆధారపడవలసి వుంటుంది. అంటే మా పాఠశాలలలోని ఉన్నత ప్రమాణాల రక్షణము, సామర్థ్య పోషణము అంతా విద్యార్థుల తల్లిదండ్రులమీద ఆధారపడి వుంటుంది. ఈబాధ్యతలను వారు నిర్వహించగలరని ఆశిస్తున్నాము."

బస్సులు ఢీకొని 45 గురికి గాయాలు

కన్నూనూర్, నవం 11: క్రిందటి శనివారంరాత్రి, కన్నూనూరు పాలపద్ద రెండు బస్సులు ఢీకొన్న ఫలితంగా 45 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ వార్త తెలియటంతోనే పోలీసులువచ్చి క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రిలో చేర్చారు. ఇద్దరు డ్రైవర్లు ముగ్గురు స్త్రీలతోసహా 36 మందికి చికిత్స జరుగుతున్నది. మిగతా వారికి చికిత్సచేసి పంపేశారు. డ్రైవర్లు యిద్దరికీ బలమైన గాయాలు తగిలాయి. వారిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ

మంచిర్యాల డివిజన్

R. C. No. 15194/MIO/63(1) Dated 09-10-63

వేలము ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన కలప వేలము, గవర్నమెంటు టింబరు సప్లయ్ డిపో, మంచిర్యాల, మరియు ఏటూరునాగారములో ప్రతి డిపోకు ఎదురుగా సూచించబడిన తేదీలలో అటవీ శాఖాధికారి మంచిర్యాలవారిచే, లేక వారిచే అనుమతించబడిన ఇతర అధికారిచే గాని వేలము వేయబడును.

క్రమ సంఖ్య	డిపో పేరు	కలప వివరము	వేలము యగు తేదీ
1.	గవర్నమెంటు టింబర్ సప్లయ్ డిపో, మంచిర్యాల	టేకు దుంగలు పొందు 106 cft	తే॥ 19-11-63 2-00
2.	గవర్నమెంటు టింబర్ సప్లయ్ డిపో, జన్నారం	(ఎ) టేకు దుంగలు పొందు 80,000cft (బి) టేకు సన్‌స్లైజులు 14,000cft (సి) టేకు రీపర్లు 12,000cft (డి) హాన్ టేకు దుంగలు పొందు 5,000cft (ఇ) టేకు పరాట 2,500cft (ఎఫ్) టేకు కోల చివరి ముక్కలు & అంపపు పొట్టు 260 లారీ లోడు	20-11-63 తే॥ మొదలు 11-00 అవసర మైనచో ఇతర తేదీలలో

తె. అప్పారావు, MSc., A.I.F.C.
అటవీ శాఖాధికారి, మంచిర్యాల.

జామి పంచాయితీ, జామి, విశాఖపట్నం జిల్లా-టెండరు నోటీసు

విశాఖపట్నం జిల్లాలోని జామి పంచాయితీ ఏరియాలో యీ క్రింద నుదహరించిన పనులు చేయుటకున్ను, పంచాయితీకి యీ క్రింది వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికే కోరబడుచున్నవి. సదరు టెండర్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అధికారమీయబడిన మరియొకరిచే గాని, ది 21-11-1963 తేదీ సాయంత్రము గం 4-00 ల వరకు తీసుకొనబడును. కాలము దాటిన పిదప వచ్చు టెండర్లు ఎట్టి పరిస్థితులలోను అంగీకరించబడవు. టెండరు కండిషన్లు వగైరా పంచాయితీ ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును. ధరావతు చెల్లించని వారి టెండర్లు స్వీకరింపబడవు. షెడ్యూలు

వరుస నెం.	పని పేరు లేక కావలసిన వస్తువుల వివరము	ఎస్టిమేటు మొత్తం లేక వస్తువుల సంఖ్య	ధరావతు మొత్తం
1.	దేవాలయం వీధిలో శ్రీ డి. బి. నరసింహరాజుగారి యింటివద్ద నుంచి డెయిరీ మార్కెట్టువరకుసిమెంటురోడ్డువేయుట.	రు. 3500-00	175-00
2.	శ్రీ సత్యానందంగారి యింటివద్ద నుంచి లోకళ్ల వీధివరకు యున్న రేవు మెట్లు రిపేర్సు.	రు. 450-00	రు. 25-00
3.	రోకళ్ళ వీధి ప్యాకింగు రిపేర్సు చేయుట.	రు. 325-00	రు. 16-00
4.	క్షత్రియుగారి వీధి ప్యాకింగు రిపేర్సు.	రు. 600-00	రు. 30-00
5.	బ్రాహ్మణుల పెద వీధి రిపేర్సు.	రు. 675-00	రు. 35-00
6.	స్టేషనరీ సామాన్లు సప్లై చేయుట.	.....	రు. 15-00
7.	10' అం॥ పొడవు 1½ అం॥ చుట్టుకొలత గల తంగేడుగాని లేక గీడిస కర్ర బ్లైటింగు పోల్సు.	నెం॥ 40	రు. 10-00
8.	3'-0 × 2'-8" సైజు R. C. డ్రెయిన్సు.	నెం॥ 10	రు. 20-00
9.	5'-0 × 3'-0 సైజు కంబ కర్ర బోర్డు తయారుచేసి, పంచాయితీ సమాచారము వ్రాసి సప్లై చేయుట.	నెం॥ 1	రు. 5-00
10.	మీనియలు సిబ్బందికి బిన్నీ కాకీ డ్రెస్సు చొక్కాలు, నిక్కర్లు సప్లై చేయుట.	11 జతలు	రు. 15-00

పంచాయితీ ఆఫీసు, జామి. ది 6-11-63

తె. శ్రీరామచంద్రమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



రేపటి పంటకోసం
ఒక దోసెడు
ధాన్యం...

విత్తనాలు జల్లే కాలంవరకూ, జాగ్రత్తగా దాచిన బంగారు ధాన్యం...తిరిగినాటితే పొలాల్లో పుష్కలంగా పండుతుంది.

వ్యవసాయంలో లాగే పరిశ్రమలో కూడా పెంపొందాలి. ఈ ప్రధానసూత్రాన్ని గుర్తెరిగిన ఎవ్రెలా తాను సంపాదించిన దానిలో చాలా భాగాన్ని వచ్చే సంవత్సరాల పెరుగుదలకూ అభివృద్ధికీ-తిరిగి తన సంస్థలో పెట్టుబడిగా పెడుతుంది.

ఒకనాటి భావం ఈ నాటి జాతీయ సంస్థ

ఎవ్రెలా
బ్యాటరీస్ లిమిటెడ్
బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • కాన్పూరు

బెల్లం పరిశ్రమలో ప్రభుత్వ జోక్యం

—కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 11: బెల్లం అంతరాష్ట్ర రవాణాపై ఆంక్ష విధించటంతో ఒక రాష్ట్రంలోని బెల్లం ధరలకు మరొక రాష్ట్రంలోని ధరలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఏర్పడింది. ధరలను క్రమబద్ధం చేయటానికి బెల్లం పరిశ్రమలో ప్రభుత్వం జోక్యం కల్గించుకునే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఈ విషయంపై తమ తమ అభిప్రాయాలను తెల్పవలసిందిగా వివిధరాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం కోరినట్టు తెలుస్తున్నది.

బెల్లాన్ని ఉత్పత్తిచేసే ప్రధాన కేంద్రాలలో ఒకటైన యు. పి.లో బెల్లం ధరలు క్వింటాల్‌కు రూ 51 నుండి రూ 54 లకు పెరిగాయి. బెల్లం అవసరమైన చుట్టు ప్రక్కల ప్రాంతాలలో క్వింటాల్ బెల్లం ధర రూ 105 నుండి రూ 120 కి పెరిగింది.

ధరల పెరుగుదలవల్ల ఇబ్బంది పడుతున్న రాష్ట్రాలలో గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, అస్సాం, మధ్యప్రదేశ్, బెంగాల్, ఢిల్లీ ఉన్నాయి. (ఎ. పి. ఏ.)

దీపాన్ని స్వల్పకాలంలో చెడిపోనివ్వకండి!

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను* అమర్చి

దీపం ఎక్కువకాలం మనగలిగేటట్టు చేయండి



ఫిలిప్స్ కొనండి—
డబు మిగుల్చుకోండి

ఫిలిప్స్ బలాస్టులు శాస్త్రీయ పద్ధతిని చేయబడి నందున దీపం చాలాకాలం మనగలదు. ఏ యిబ్బంది లేకుండా పనిచేయును. ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు లాంపుకు పూర్తి వాస్తేజిని అందజేసి దీపం అద్భుతంగా కాంతివంతంగా వెలిగేలా చేస్తాయి. ఫిలిప్స్ నాణ్యతకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చును. ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను అమర్చుకొని డబ్బు మిగుల్చుకోండి.

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులు అంతర్జాతీయ నమూనాల ప్రకారం చేయబడినవి. ఐఇసి 82

ఫిలిప్స్
పాలియెస్టర్ బలాస్టులు
* త్వరగా చెడిపోయే ఎక్కువదనం—ఏంతత్వరలేకుండా మనగలవు.
* దీపాలను సరియైన వాస్తేజిని అందజేయును, ఎక్కువ కాంతి నిచ్చునట్లు చేయును.
* పనిచేసేప్పుడు ధ్వనిరహితము.
* ఉష్ణ శేషాలను తగ్గట్టు చేయబడినవి. చెమ్మ శేషాలను చెక్కు చెదరవు.

మీ దగ్గరి ఫిలిప్స్ డీలరు వద్దకు ఇంకా పూర్తివివరాలు తెలుసుకోండి.

మీ ఫ్లూరెసెంట్ ఫిట్టింగులలో

PHILIPS

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను

అమర్చి దీపం బాగా వెలిగేలా చూచుకోండి — ఖర్చు కూడా కలిసి వస్తుంది

*సాధారణంగా 'చోక్' అని అంటూ వుంటారు.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ అధిక కార్తిక బహుళ ద్వాదశి

1963నం॥ నవంబరు 12 మంగళవారం ముం॥ ద్వాదశి తె. 5-5; ఉత్తరభద్ర ఉ. 8-13; వర్జ్యం పా. 5-29 ల 7-15 కు.

బహుళ త్రయోదశి నవంబరు 13 బుధవారం ఉ॥ త్రయోదశి (పూర్తి); హస్త వ. 10-43. వర్జ్యం పా. 7-38 ల 9-25 కు.

ఆంధ్రపత్రిక

ఒరులయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరమాణము పరమధర్మపదముంకెల్కన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ అధిక కార్తిక బహుళ ద్వాదశి మంగళవారం

గవర్నర్ ప్రసంగం

రాష్ట్ర గవర్నర్ శ్రీ నగేష్ మొన్న ఉభయ శాసనసభల సమష్టి సమావేశాన్ని ప్రారంభిస్తూ చేసిన ప్రసంగం చప్పగా, నిరుత్సాహకరంగా ఉన్నదని ప్రతిపక్షాలవారు పెదవి విరిచారంటే ఆశ్చర్యం లేదు. తతిమ్మా విషయాల సంగతి ఎలా ఉన్నా, కనీసం రాష్ట్రం ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను సమగ్రంగా సమీక్షించి వాటికి ప్రభుత్వం ఆలోచించిన పరిష్కారమార్గా లేమిటో చెప్పకపోవడం అందుకు ముఖ్య కారణం.

రాష్ట్రం ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలలో ఇటీవల వరదల బీభత్సం చాలా ప్రధానమైంది. అక్టోబర్ చివరి వారంలో సంభవించిన అతివృష్టి ఫలితంగా కోస్తా జిల్లాలలో మురుగుకాల్వలు, కొండవాగులు పొంగి, కొన్ని లక్షల ఎకరాలలో కోతకు సిద్ధంగా ఉన్న పంటలను నాశనం చేశాయి. వరద ప్రాంతాలలో ముఖ్యమంత్రి సదితర మంత్రులు పర్యటించి పరిస్థితి స్వయంగా తెలుసుకునివచ్చారు. వరదలు సంభవించి ఇప్పటికప్పుడే పదిహేనురోజులైంది. కాబట్టి, జిల్లా కలెక్టరునుండి ప్రభుత్వానికి నివేదికలు వచ్చి ఉంటాయి. అటువంటప్పుడు వరదల బీభత్సం ఎంత దారుణంగా ఉందో, ఏయేజిల్లాలలో ఎంతమంట నాశనమైపోయిందో, ఉత్తరోత్తర ఇటువంటి పీడాదశ్శిక సంభవించకుండా మురుగు కాల్వలకు ప్రభుత్వం తలపెట్టిన ఏర్పాట్లేమిటో ఇవేమీ గవర్నరు చర్చించకుండా కేవలం ప్రసంగపాఠాన్నా అక్టోబర్ చివరి వారంలో అతివృష్టి ఫలితంగా పైర్లు దెబ్బతిన్నాయని, పరిస్థితిని ప్రభుత్వం గమనిస్తూందని ఒక్క ముక్కలో కొట్టివేయడం శోచనీయం. పైగా రాష్ట్ర మొత్తం మీద పైర్ల పరిస్థితి ఇంతవరకూ బాగానే ఉంది అని ఆయన అనడం మరీ వింతగా ఉంది. అటు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోగాని ఇటు కృష్ణా-గోదావరి జిల్లాలలోని జిల్లాలు కూడా విపరీతంగా దెబ్బతిన్నప్పుడు మొత్తం మీద పైర్ల పరిస్థితి ఎలా బాగుంటుందో చెప్పలేం.

రాష్ట్ర ప్రజల నెదుర్కొంటున్న మరో ముఖ్యసమస్య ధరల అదుపు. కోస్తాజిల్లాలలో ఇటీవల వరదలబీభత్సంమూలంగా ఆహారధాన్యాల ధరలు మరింత పెరిగినట్లు తెలిసింది. ధరల అదుపును, బియ్యం అధికోత్పత్తితో ముడిపెట్టడం వినా, ప్రభుత్వం సంకల్పించిన తాత్కాలిక చర్యలేమిటో గవర్నర్ చెప్పనే లేదు. సాంద్ర వ్యవసాయం ద్వారా సాధించదలచిన అధికోత్పత్తి ఎప్పటికి సాధ్యమవుతుందో, ఉత్పత్తి ఏమాత్రం పెరుగుతుందో, ఏమాత్రం ధరలు తగ్గించగలరో ప్రభుత్వానికే తెలియదు.

ఇక వ్యవసాయం, పరిశ్రమలు వీటి అభివృద్ధి విషయంలో తెలిసిన విషయాలనే, పునః చెప్పడం తప్ప, విశేషమేమీ లేదు. విశేషమల్లా రాజమండ్రి కాగితం మిల్లును తిరిగి ప్రైవేటు యాజమాన్యానికి ఒప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయం. "ప్రజాస్వామికసామ్యవాద సమాజలక్ష్యం" ప్రకారం పైలైనన్ని పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందికి తేవాలన్నది భారతప్రభుత్వ విధానం కాగా, మన రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలను తన యాజమాన్యం క్రిందకు తెచ్చుకోకపోగా, ఇప్పుడు తన యాజమాన్యం క్రింద ఉన్న పరిశ్రమలలో పైలైనన్ని పదలించుకోవాలను కోవడం, కాంగ్రెస్ లక్ష్యానికిగాని, భారత ప్రభుత్వ విధానానికిగాని ప్రతిష్ఠ తేకూర్చేదిగా లేదు. 1948 నరకు ప్రైవేటు యాజమాన్యం క్రింద ఉన్న ఈ మిల్లును, అభివృద్ధి పరచాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్నది. రెండవ ప్రణాళికలో దీనికి 190 లక్షలు మూడవ ప్రణాళికలో 4 కోట్లు కేటాయించారు. ఇంత కేటాయించినా సాధించిన అభివృద్ధి శూన్యం. ఈ మిల్లుకు మూడవ ప్రణాళికలోని అందనా 4 కోట్లను 5 కోట్లకు పెంచినా ఇంకా రెండు కోట్ల కావాల్సి ఉంటుంది. గాబట్టి ధనాభావంచేత ప్రభుత్వం కనిని తిరిగి ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించాలని నిర్ణయించినట్లు గవర్నర్ చెప్పారు. కేవలం ధనాభావం ఒక్కటే కారణమై ఉండదు. ఇప్పటికే కొన్ని కోట్ల ఖర్చుపెట్టినా, కన్నించని అభివృద్ధి తృతీయ ప్రణాళికా కాలంలో మరో 7 కోట్లు ఖర్చు పెడితే కన్పిస్తుందన్న నమ్మకం కలగపోవడమే; యాజమాన్యం ఎవరిదైనా మనకు కావలసిందల్లా పరిశ్రమ అభివృద్ధిలోకి రావడం.

విజయవాడ పురపాలక సంఘ వజ్రోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

విజయవాడ, నవంబరు 9: వచ్చే సంవత్సరం విజయవాడ పురపాలకసంఘ వజ్రోత్సవం జరపించవలసిందిగా పురపాలక కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎం. ఎ. భద్రూద్దీను పట్టణకాంగ్రెసు కార్యవర్గం సూచించింది. ఈ సందర్భంగా ప్రీయుతులు కామరాజ్, సంజీవరెడ్డిగార్లను అప్పగించాలనికూడా సూచించారు.

ఈ కార్యక్రమ సమాదేశానికి శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు.

పళ్ల ఎగుమతి అభివృద్ధికి కార్పొరేషన్

మద్రాస్ నవంబర్ 9: దక్షిణాది రాష్ట్రాలనుండి విదేశాలకు పళ్ల ఎగుమతిని వృద్ధిచేసే నిమిత్తము త్వరలో మద్రాస్‌లో ఒక కార్పొరేషన్ ఏర్పడనున్నది. పళ్లతోటలను పెంచేవారు, ఎగుమతిదారులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్పొరేషన్‌లో సభ్యులుగా వుంటారు.

విక్రయశాలలు

మద్రాస్, నవంబర్ 8: రాష్ట్ర మార్కెటింగ్ డిపార్టుమెంటు 'అగ్ మార్కు' వస్తువులను ప్రచారములోకి తెచ్చుటకు కృషిచేస్తున్నది; మద్రాస్‌లో ఇప్పుడు 28 'అగ్‌మార్కు' విక్రయశాలలు వున్నాయి. వచ్చేవారం ట్రిప్లికేన్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఆరోగ్య మంత్రి శ్రీమతి జోతి వెంకటాచలం ప్రారంభోత్సవము చేస్తారు. రిసెప్షన్ బోర్డు ఉద్యోగుల సౌకర్యముకోసము దీనిని ఏర్పాటుచేస్తున్నారు. త్వరలో చీపాక్‌లో మరొక విక్రయశాలను ప్రారంభిస్తారు.

హిందీ అభివృద్ధి, ప్రచారం, వ్యాప్తి

పర్యవేక్షణకు దేశీయ వ్యవహారాల మంత్రి అధ్యక్షతను సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 9: భాష అభివృద్ధి ప్రచారాలనూ, కేంద్రప్రభుత్వ వ్యవహారాలకు దాని వాడకాన్ని క్రమేణా ఎక్కువ చేయటాన్ని పర్యవేక్షిస్తూ వుండేందుకు దేశీయ వ్యవహారాల మంత్రి గుల్జారీలాల్ నందా అధ్యక్షుడుగా ముఖ్యమంత్రులు ఒక సంఘం ఏర్పాటు అయింది.

శ్రీ నందా అధ్యక్షతను ఇష్టాగోష్ఠిగా జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ సంఘం ఏర్పాటు గురించి నిర్ణయం జరిగింది. ఈ సమావేశానికి అహోబిలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ కూడా హాజరైనారు.

హిందీ విషయమే కాక, ఈ సమావేశంలో చేర నిరోధక నిర్బంధచట్టాన్ని పొడిగించటం, విద్యార్థుల అక్రమ ప్రవర్తన, అఖిలభారత వ్యవసాయశాఖ ఏర్పాటు. నాల్గవ ప్రణాళిక అమలుకు కావలసిన సాంకేతిక సిబ్బంది గురించికూడా ముఖ్యమంత్రులు చర్చించట్లు తెలిసింది.

హిందీసంఘంలో కేంద్ర న్యాయమంత్రి ఎ. కె. సేన్, విద్యామంత్రి హుమయూన్ కబీర్‌కూడా సభ్యులుగా ఉంటారట.

హిందీ అభివృద్ధి, ప్రచారం విషయంలో అందరికీ సమ్మతమయిన ప్రయత్నాలు చేసేందుకు అన్నిరాష్ట్రాలకూ ప్రాతినిధ్యంవుండే ఒక సంఘాన్ని ఏర్పాటు చేయటమవుతుందని లోగడ ప్రభుత్వం పార్లమెంటులో ఇచ్చివున్న హామీననుసరించి ఈ సంఘం ఏర్పాటు అయింది.

హిందీ నిరోధక నిర్బంధచట్టాన్ని మరొక మూడేండ్లపాటు అమలులో వుంచాలన్న కేంద్రప్రభుత్వప్రతిపాదనకు ముఖ్యమంత్రులు అంగీకరించారు. ఈ చట్టం కాలపరిమితి ఈ నంవత్సరాంతంతో తీరిపోనున్నది. 1950 మంచీ దీని కాలపరిమితిని ఇట్లా హెచ్చించుకుంటూ వస్తున్నారు.

విద్యార్థుల సమస్య

విద్యార్థులలో క్రమశిక్షణాలోపం అన్నది శాంతిభద్రతల గురించిన చర్చనందర్భంలో చర్చించిన. విశ్వవిద్యాలయాలలో, కాలేజీలలో రాజకీయాలూ, రాజకీయకక్షలూ ప్రవేశపెట్టరాదని రాజకీయపక్షాలు వాటిలో అని ఒప్పందానికి రావాలని విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ సూచించి వున్నది. విశ్వవిద్యాలయాధికారులు విద్యార్థులు ఏర్పరచే రాజకీయ సంఘాలను గుర్తించరాదనికూడా సూచించివున్నది. ముఖ్యమంత్రులు ఆ సూచనలను అమోదించారు.

అంతేగాక, విద్యార్థిసంఘాల సభ్యత్వ రుసుము ఇప్పటివలె నిర్బంధంగా వసూలు కాకుండా చూసేటట్లయితే, సంఘాలు బలహీనపడి, రాజకీయాలు తగ్గగలవని ఒకముఖ్యమంత్రి సూచించారట. ఈ సూచనను ముఖ్యమంత్రులు నిదానంగా పరిశీలించవచ్చునని తెలిసింది.

అఖిలభారత వ్యవసాయశాఖ ఏర్పాటు విషయంలో వివరాలను ఇంకా జాగ్రత్తగా పరిశీలించాలని ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారట. నాల్గవప్రణాళిక అమలుకు అవసరమయే అదనపు సాంకేతిక సిబ్బందిని సిద్ధంచేసుకొనేందుకు శిక్షణ కార్యక్రమాలను రూపొందించటానికి వెంటనే పూనుకోవాలని ముఖ్యమంత్రులు భావించారట.

'ఒకేగది' గృహవసతి

ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, నవం 10: తక్కువ జీతాలు గల ప్రభుత్వోద్యోగులకు "ఒకగది" గృహవసతులను నిర్మించడాన్ని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు తీవ్రంగా విమర్శించారు. అటువంటి గృహాలను నిర్మించవద్దని ఆయన ఇంజనీర్లను కోరారు.

ఢిల్లీలో రామకృష్ణపురం అనే ఒక కొత్త అభివృద్ధిపథకంకోసం గృహాలను హిందూస్థాన్ గృహనిర్మాణ కర్మాగారంలో తయారు చేస్తున్నారు. అందులో తయారవుతున్న నమూనా ఇను నేడు ప్రధానమంత్రికి చూపించారు. ఆ సందర్భంలో ఆయన ఈ విమర్శ చేశారు.

పారిస్, నవంబరు 8: 1956 లో సూయజ్ కాలువమీద జరిగినదాడి అనంతరం ప్రప్రథమంగా ఈ వేళ ఫ్రాన్స్, సమైక్య అరబ్ రిపబ్లిక్‌లు దౌత్యసంబంధాలను పునరుద్ధరించుకున్నారు.

నాలుగవప్రణాళికలో విద్యకు 10 శాతం

సెకండరీ ఉపాధ్యాయుల కార్యవర్గం అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 10: నాలుగవ పంచవర్ష ప్రణాళికలో విద్యకు కనీసం 10 శాతం కేటాయింపు చేయాలని అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య జాతీయ కార్యవర్గం నేడు సూచించింది. ఈ 10 శాతంగాక ఇంకావ్యవసాయ, సహకార, విద్యుత్ అభివృద్ధి, పశుపోషణ, పరిశ్రమల, శాఖల నుంచికూడా కొన్నిమొత్తాలను విద్యకై మళ్ళించాలని తీర్మానంలో పేర్కొన్నది.

సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. పి. రాయ్ విలేఖరులతో మాట్లాడుతూ కేటాయింపులో సగంభాగం నిర్బంధ, ఉచిత, ప్రాథమికవిద్యకై ప్రత్యేకించాలని, 30 శాతం సెకండరీవిద్యకు ఖర్చుచేయాలని సూచించారు. ప్రణాళికా సంఘ విద్యావిభాగం ఉపాధ్యాయులను విశ్వసించి వారి ప్రతినిధులను సంప్రతించాలని కోరారు. కేంద్ర సలహామండలిలో ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు.

బ్యాంకులపై మీనన్ అక్కసు

జాతీయం పద్దంటూనే విపరీత ప్రసంగం

హైదరాబాదు, నవంబరు 10: బ్యాంకులను జాతీయం చెయ్య నక్కరలేదంటూ, ఆ బ్యాంకుల ఉన్నతి, పంపిణీలమీద అధిపత్యం పుండటానికి తాను పూర్తిగా వ్యతిరేకిస్తూంటూ మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఒక విధమైన నవరీతి ప్రసంగం చేశారు.

దేశంలోఉన్నత్తి పంపిణీలమీదలజమాయిషీ పూర్తిగాసమాజాయత్తం చేస్తేనేగాని, అభివృద్ధిని సాధించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "ప్రస్తుతం దేశంలో కొద్దిమంది వ్యాపారులు బ్యాంకులు ఈ ఉన్నత్తిని, పంపిణీని కంటోలుచేస్తున్నాయి. ఇది కరాచీకాంగ్రెస్ తీర్మానానికి, రాజ్యాంగధర్మానికి కూడా విరుద్ధం. అంతేకాక ఇందువల్ల జాతిలో భావైక్యాన్ని సాధించడం గూడా అసాధ్యమై పోతున్నది."

"ఇప్పుడు దేశంలో ధనం వున్నవాళ్ళ మరీ ధనవంతులు, బీదలు మరీ దరిద్రులు అయిపోతున్నారు. ఇది జాతియొక్క ఆశయాలకు, లక్ష్యాలకు పూర్తిగా విరుద్ధంగా వుంది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. ధనవంతులు నిజంగా మరీ ధనవంతులు పోతున్నారు. కాని దరిద్రులు మరీ దరిద్రులు కావడంలేదు. పూర్వం ఏ స్థితిలో వున్నారో, ఇప్పుడు అదేస్థితిలో వున్నారు. వారిస్థితిలో మార్పురాలేదు. ఇందులోవున్న రహస్యం ఇది. దరిద్రులు దరిద్రులయిక్క పొరాన్ని అంటుకున్నారు. అందులో ఇంకా కోల్పోవడం అన్నదిలేదు."

దక్షిణాఫ్రికకు పెట్రోలియం సరకుల సరఫరా నిషేధం

ధర్మకర్తృత్వసంఘం తీర్మానం

సమితి కార్యాలయం, నవంబరు 9: దక్షిణాఫ్రికాకు సమితి సభ్యరాజ్యాలు పెట్రోలియంసరకులను సరఫరా చేయరాదటంటూ 38 ఆఫ్రికా-ఆసియా రాజ్యాలు నైరృతి ఆఫ్రికా సమస్యపై ప్రతిపాదించిన తీర్మానాన్ని నేడు సమితి ధర్మకర్తృత్వ సంఘం అత్యధికమైన సంఖ్యాబలంతో ఆమోదించింది. అమెరికా తీర్మానానికి విరుద్ధమైన అభ్యంతరాలను తెల్పిచ్చటికే ప్రయోజనం లేకపోయింది.

ఆఫ్రికాదేశాల పక్షాన ఇరవైమంది ప్రతినిధులు ఇచ్చిన ఎటువంటిచ్చిన వినకుండా అది దురాక్రమణచర్య కాగలదని తీర్మానంలో పేర్కొనబడింది.

తీర్మానానికి 82 మంది అనుకూలంగా, 6 గురు వ్యతిరేకంగా వోటు చేశారు. వ్యతిరేకంగా వోటుచేసిన రాజ్యాలు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, పోర్చుగల్, స్పెయిన్, దక్షిణాఫ్రికా. 16 మంది వోటింగులో పాల్గొనలేదు.

పెట్రోలియం సరఫరాకు సంబంధించిన అంశంపై వేరే వోటింగ్ జరిపారు. 72 మంది అనుకూలంగా, 14 మంది వ్యతిరేకంగా వోటుచేశారు. 18 మంది వోటింగులో పాల్గొనలేదు.

తీర్మానంపై రెండురోజులు చర్చ జరిగింది.

అమెరికా వర్ణవివక్షణ విధానాన్ని వ్యతిరేకిస్తున్నదని, కాని తీర్మానంలోని కొన్ని భాగాలను ఆమోదించలేక పోతున్నదంటూ అమెరికా ప్రతినిధి చేసినవాదాన్ని ఆఫ్రికన్ ప్రతినిధులు త్రోసిపుచ్చారు. వారు అన్యాయవేళంగా అమెరికాను విమర్శించారు.

తీర్మానం యిప్పటికంక సర్వసభ్య సమావేశానికి పంపబడుతుంది.

తీర్మానం దక్షిణాఫ్రికా విధానాలను ఖండించింది. అయుధాలు, పెట్రోలియం సరుకులను దక్షిణాఫ్రికకు సరఫరా చేయరాదని కోరింది. నైరృతి ఆఫ్రికాలోని అంతర్జాతీయ వ్యాపారసంస్థల కార్యకలాపాలు ఎటువంటి పరిణామాలు తెస్తున్నదీ పరిశీలించాలని తీర్మానం వలసవిముక్తి సంఘాన్ని కోరింది.

యూదులపై ఆరోపణ తగదు

వాటికన్ మండలి విజ్ఞప్తి

వాటికన్, నవంబరు 8: ఏసుక్రీస్తును శిలువకు వెయ్యడానికి యూదులే సమష్టిగా బాధ్యులన్న న్యాయవిరుద్ధమైన ఆరోపణను తిరస్కరించవలసిందిగా వాటికన్ సర్వప్రతినిధి మండలి నేడు విజ్ఞప్తి చేసింది.

రోమన్ కాథలిక్కులకు, యూదులకు మధ్యగల సంబంధాలను అభివృద్ధిపరచే నిమిత్తం రూపొందించబడిన ఒక పత్రాన్ని, మండలి సమావేశానికి హాజరైన 2000 మంది బిషప్‌లకు అందజేశారు.

కృశ్చేవ్ ప్రకటన ప్రాముఖ్యం

తటస్థ పరిశీలకుల భావం: కౌల్ అభినందన

న్యూఢిల్లీ, నవంబర్ 8: ఏ యుద్ధమయినా అణుప్రయోగం ద్వారా పరాయిదేశంలో అక్రమప్రవేశం జరిపితే, అది నూటికి నూర్రానికి విరుద్ధం అగాలదని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ చేసిన ప్రకటన ప్రాముఖ్యం కలిగినదిగా భావించబడుతున్నట్లు పి. టి. ఐ. మాస్కో విలేఖరి ప్రస్తావిస్తారు.

గతవారం సోవియట్ జాతీయ దినోత్సవ విందులో కూడా క్రూబాను దృష్టిలోపుంచుకుని శ్రీ కృశ్చేవ్ ఈ ప్రకటన చేసినా, దీనిని వేరే చలాలర్థంపుండగలట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాను గనుక క్రూబాపై దాడిచేస్తే, రష్యా క్రూబా రక్షణకు పూనుకుంటుందని చెప్పడమే శ్రీ కృశ్చేవ్ ఇంకా స్పష్టపరిచినట్లయింది. బహుశః చైనాకు కూడా ఇది వర్తిస్తుందని వీరిభావంగా వున్నది.

శ్రీ కృశ్చేవ్ ప్రసంగానంతరం భారత రాయబారి శ్రీ కౌల్ శ్రీ కృశ్చేవ్ పద్దకు వెళ్ళి అభినందించారు. మీరు శాంతియుత సహజీవనం గురించి చెప్పినది చాలా ముఖ్యమైనదిట్టిది. కాని మీరు ఇంకా చెప్పకపోయిన భాగం ఇంకా ఎక్కువ ప్రాముఖ్యం, విలువ, లోతుగా భావిస్తున్నాను" అన్నారు.

అంతకుముందు శ్రీ కౌల్‌వద్దకు ఒక సోవియట్‌మార్షల్‌వచ్చి భారత్‌లో నెహ్రూ అనుసరించే సోషలిజం విషయం కావాలని కోరుతూ టోస్టు ప్రతిపాదించారు.

శ్రీ కృశ్చేవ్ మరో టోస్టు ప్రతిపాదిస్తూ రష్యా చైనాల విభేదాల గురించి ఊహాగానాలు చేయుద్దని కేటులిస్తూ దేశాలను హెచ్చరించారు. త్వరలోనే ఆ విభేదాలు పరిష్కారం కాగలవని చెప్పారు. ఏడేండ్లలో రష్యా ఆర్థిక రంగంలో అమెరికాను అధిగమించగలదని సూచించారు. రష్యా నుంచి మారణాస్త్రాలు ప్రయోగిస్తే, అరగంటలో అమెరికాపై పడి భస్మీపటలం చేయగలదని హెచ్చరిస్తూ శ్రీ కృశ్చేవ్ "యినా రష్యా శాంతిని శాంతియుత సహజీవనాన్ని కోరుతున్నది" అన్నారు.

ప్రపంచంలో ముఖ్యస్థానానికి విజ్ఞానశాస్త్రాలలో విజయాలు

ఆవశ్యకతపై నెహ్రూ: రష్యన్ వ్యోమగాములకు స్వాగతం: సోవియెట్ కృషి ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 10: సోవియెట్ గగనవిజేతలు భావి తరానికి భవ్యచిహ్నాలు, ప్రతినిధులూ అని భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రస్తుతించారు.

రష్యా రోదసీ విజేతలు శ్రీమతి వాలెంటీనా టెరిస్కోవా అమె భర్త మేజర్ అండ్రీ నికొలాయ్, లెఫ్టినెంట్ కర్నల్ బైకొవస్కీ గౌంవార్డం పెక్కుసంస్థలు రామలీల గ్రౌండ్స్‌లో సన్మానం జరిపిన సందర్భంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ ఈ విశ్వాంతరాళ విహారులు భావియుగం ప్రతినిధులు అయినప్పటికీ విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలలో సోవియట్ రష్యా సాగించిన ఘనమైన పురోభివృద్ధికికూడా నిదర్శనాలన్నారు.

రామలీలా మైదానంలో సర్వాలంకార శోభితమైన వేదికమీదకు సోవియట్ గగన విజేతలు రాగానే సభికులు 40 నేల మందికిపైగా హర్షధ్వనులు చేశారు.

సన్మాన సభకు ఢిల్లీమేయర్ శ్రీ నూరుద్దీన్ అహమ్మద్ అధ్యక్షత వహించారు.

కాంగ్రెసేతరపక్షాల సంఘం అధ్యక్షుడు శ్రీ బ్రిజ్‌మోహన్ రక్షణ సమస్యలను సభికులకు వివరించారు చేశారు.

సోవియట్ రాయబారి శ్రీ బెనెడిక్టోవ్, వివిధ దేశాల రాయబారులు, కేంద్రమంత్రులు కార్మిక సంస్థల ప్రతినిధులు సన్మానోత్సవానికి హాజరైనారు.

సోవియట్ వ్యోమగాములు పదిరోజులపాటు భారతదేశంలో పర్యటిస్తారు.

టెరిస్కోవా; నికొలాయ్‌లు కొద్దిరోజుల క్రితమే దంపతులైనారు.

విశ్వాంతరాళలో విజయవిహారం చేసిన మొదటి మహిళ టెరిస్కోవా. ఈమెకంటె రెండురోజుల ముందు బైకొవస్కీ రోదసీయానం చేశారు. కొద్దికాలం ఉపగ్రహాలు వేర్వేరు అంతరిక్ష నౌకలలో భూప్రదక్షిణం చేస్తున్నారు.

బైకొవస్కీ లోపాటు ఆయన సతి వాలెంటీనా బైకోవ్‌స్కాయి కూడా భారతదేశం వచ్చారు.

సోవియెట్ రష్యాలో శాస్త్ర పురోభివృద్ధి

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో సోవియెట్ రష్యాలో విజ్ఞానశాస్త్ర రంగంలో పురోభివృద్ధి సామాన్య మానవునికి సయితం సత్ఫలితమిచ్చినదన్నారు.

"50 సంవత్సరాల క్రితం సోవియట్‌రష్యా అన్యులకు గూఢ రాజ్యంగా ఉండేదేగాక, కేవలం సాంకేతిక, విజ్ఞానశాస్త్ర రంగాలలో వెనుకబడి అందులో స్థానంపొందిన పునాది" అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

భారత్‌లో కృషి

భారతదేశంలో కూడా సామాన్య మానవుని అభ్యుదయం నిమిత్తం కృషి ప్రారంభమైనదని; ఇప్పుడు అవసరమైనట్లల్లా ప్రజలు నిర్మాణాత్మకమైన పెద్దిరి అవలంబించడమని శ్రీ నెహ్రూ చెప్పారు.

"మనకు మాటలుచెప్పుకువ; చేతలుతక్కువ. చేతలక్ష్యాలను సాధించడానికి ప్రజలు కృతనిశ్చయంతో, క్షమసహనాలతో కృషిచెయ్యాలి" అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

భారత ప్రధాని ఇంకా యిలా ప్రసంగించారు.

భవిష్యత్తులో ప్రపంచ వ్యవహారాలలో భారత్ ముఖ్యమైనపాత్రను అమూల్యమైన పాత్రనునిర్వహించాలింటే విజ్ఞానశాస్త్రాలు, సాంకేతికశాస్త్రము వీటిని సంపదెక్కువగా తెలుసుకోవలసిందే కృషిచెయ్యాలి.

"మన నిర్బంధీతంలోను, దేశపునర్నిర్మాణ కృషిలోను, లక్ష్యిక పారిశ్రామికాభివృద్ధికి నిమిత్తమూ మనం కొత్త టెక్నిక్‌లను అమలులోకి తెస్తూవుండాలి.

"ఇక్కడవున్న గగనవిజేతలు మన మిత్ర దేశంనుంచి వచ్చారు. రష్యాలో మనకు చిరకాలంగా మైత్రీ సంబంధాలు వున్నవి. అవి దినదినాభివృద్ధి చెందుతున్నవేకూడా.

గత కొంతకాలం సంవత్సరాలలో ప్రపంచం శీఘ్రగతిని మారిపోయింది. విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలలో చాలా అభివృద్ధి సాధించబడింది. అయితే దురదృష్టవశాత్తు ఈ అభివృద్ధికీ, మరొక ప్రపంచయుద్ధం బెదిరింపులకు సంబంధం కానవస్తున్నది. ఆ ప్రమాదమే తొలగిపోతే మునుపటికంటె ఎక్కువ అభ్యుదయం సాధించ వీలవుతుంది.

"యుద్ధప్రమాదాన్ని తొలగించి, వివిధ దేశాలమధ్య మైత్రి, శాంతియుతసహజీవనం పెంపొందడానికి నిగిలిన రాజ్యాలతోపాటు భారత్‌కూడా కృషిచేయింది. ఈ ఆదర్శాలతోనే సోవియట్ రష్యన్ వ్యోమగాములకు సుస్వాగతం చెబుతున్నాము. నీరు మన శాంతి, స్నేహసందేశాలను సోవియట్ ప్రజకు అందజేయగలరని ఆశిస్తున్నాను."

శ్రీమతి టెరిస్కోవా మాట్లాడుతూ తాను బాలభాషలో కొద్దిగంటలే అయినా భారతీయుల ఆత్మీయత ప్రకటించగలిగినామన్నారు.

పత్రికా ప్రతినిధులతో గోష్ఠి

సోవియట్ గగన విజేతలకు ఉదయం పాలం విమానాశ్రయంలో స్వాగతమివ్వబడినమీదటం సోవియట్ రయబారి కార్యాలయంలో విలేఖరులతో గోష్ఠి ఏర్పాటు చెయ్యబడింది.

తమ భారత సందర్శనం భారత్, రష్యా సన్నిహిత సంబంధాలకు నిదర్శనమని వ్యోమగాములు ఈ గోష్ఠిలో విశదపరిచారు.

సోవియట్ రయబారి శ్రీ బెనెడిక్టోవ్ మాట్లాడుతూ ఐదుగురు సోవియట్ గగన విజేతలకు స్వాతంత్ర్యమిచ్చిన రాజధానులలో, మాస్కో తర్వాత వచ్చేది ఢిల్లీయేనన్నారు. లెఫ్టినెంట్ కర్నల్ పిసారెవ్‌స్కీ అందరు సోవియట్ వ్యోమగాములూ భారత్ సందర్శించి వున్నారన్నారు.

అంతర్గ్రహ యానం

విలేఖరులు ప్రశ్నలకు గగన విజేతలు సమాధానమిస్తూ అంతర్గ్రహ యానం జరిగే సుదినం సుదూరాన లేదన్నారు.

ప్రపంచంలో సంపూర్ణ నిరాయుధీకరణ జరిగినమీదట ఏ దేశంలో వైనా వ్యోమనౌకా దిగ నీలవుతుందన్నారు.

ఈ సారి వ్యోమనౌకను భారత్‌లో దించలేరుతుందా? అన్న ప్రశ్నకు ఇతర వ్యోమగాములతోపాటు మేజర్ నికొలాయ్ సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

వ్యోమగాములు కోరినదేశంలో దిగడమేకాక అన్నివాతావరణ కుక్షీగా గగన నీలవుతుందని, అయితే ఇందుకు ముందు సంపూర్ణ నిరాయుధీకరణ ప్రపంచమంతటా జరగాలని అన్నారు.

భూ మధ్య రేఖకు ఉత్తరదక్షిణాలలో 65వ అక్షాంశ రేఖలోగా, కోరినప్రాంతంలో వ్యోమనౌకను దించ సాధ్యమౌతుందని విశదపరిచారు.

"శ్రీ కృశ్చేవ్, క్రెమ్లిన్ స్వాత సందర్శంలో నిమ్మరసం, మేజర్ నికొలాయ్‌ను జత పరిచినప్పుడు మీరు మీ వివాహంగురించి తలంచారా?" అని ఒక విలేఖరి శ్రీమతి టెరిస్కోవాను అడిగారు.

"మీరు మా రహస్యాలు తెలుసుకొనగోరుతున్నారా? అంతకుముందే అంతా నిర్ణయమైనది" అని లవలవ సమాధానమిచ్చారు.

వ్యోమయాన విషయంలో ఆయన ఇనుకు చాలా సహాయపడినట్లు చెల్లడించారు.

వ్యోమయాన సమయంలోను, అంతరమూ దేపస్థితి ఎలావున్నదని అని అడిగితే యాన సమయంలో కళ్లలాలేమీలేవని, అంతరంగ వైద్యులు సుదీర్ఘ పరీక్షలుజరిపి ఎప్పటా ఏమీ లవ్వలేదని ప్రకటించారని ఆమె తెలియజేశారు.

లెఫ్టినెంట్ కర్నల్ బైకొవస్కీ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మానవుడు నేరుగ గ్రహమండలం ఎప్పుడు చేరగలడో చెప్పడం కష్టమే అయినా ఆ సుదినం సుదూరాన లేదన్నారు. అంతరిక్షంలో మజిలీలు; ముందుగు కార్యక్రమాలు సాధ్యమనే ఇటీవలి పరిశోధనలు తెల్పుచున్నవన్నారు.

సోవియట్ వ్యోమనౌకలు నీటిపై దిగడానికి వీలైనని కూడా కంచిని ఒక ప్రశ్నకు మేజర్ నికొలాయ్ జవాబిచ్చారు. అమెరికను లైనా, రష్యనులైనా కక్ష్యగతిలోట్టి ఎప్పుడు దిగాలనేది నిర్ణయించి అందుకు అనువైన వ్యోమనౌకను వినియోగిస్తారన్నారు.

ఇంటకుముందు, శ్రీమతి టెరిస్కోవా; శ్రీ బైకోవస్కీ లిఖితపూర్వక ప్రకటనలను చదివారు.

శ్రీమతి టెరిస్కోవా తమను భారత్‌కు ఆహ్వానించిన భారత ప్రభుత్వానికి, శ్రీమతి ఇందిర

ప్రాథమికవిద్య మెరుగు పరాలంటే ఐదేళ్లకోర్సు అవసరం

విద్యామంత్రులసభలో రాష్ట్రాలకు కేంద్రమంత్రి కబీర్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10:

"6–11 ఏండ్ల మధ్య వయస్కులైన బాలబాలికల్లో 80 శాతంమంది 4 వ ప్రమాణికాంతానికి పాఠశాలల్లో చదువుకుంటూ వుండేట్లు చూడగల్గితే, రాజ్యాంగ లక్ష్యాలలో ప్రధాన లక్ష్యాలలో ఒక లక్ష్యాన్ని మనము సాధించినట్లే. 11–14 ఏండ్ల మధ్య వయస్కులైన బాలబాలిక లంతా పాఠశాలల్లో చదువుకునేట్లు చూడలేకపోయినా మనము లక్ష్యంసాధించినట్లవుతుంది" అని కేంద్ర విద్యామంత్రి డా. హుమయూన్ కబీర్ ఇవాళ రాష్ట్రవిద్యామంత్రుల సమావేశంలో చెప్పారు.

ప్రాథమిక విద్యాప్రమాణాన్ని మెరుగు పరచేందుకు తృతీయప్రణాళిక కాంతానికి దేశమంతటా ఒకేవిధమైన 5 ఏండ్ల ఎలిమెంటరీకోర్సు వుండేట్లు రాష్ట్రములు చూడాలని కోరుతున్నాను. 4 ఏండ్లకోర్సుతో కొన్నిరాష్ట్రాలు వెనుకబడివున్నవి. ప్రాథమిక పాఠశాల దశలోనే స్పెన్సు నజ్జెక్టును ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు చేయాలి. దేశంలో సక్రమమైన శాస్త్రీయ వాతావరణాన్ని కల్పించేందుకు ఒక చర్యగాను, మేధత్వపు క్రమశిక్షణగాను ప్రాథమిక స్థాయిలో స్పెన్సు బోధించటం ప్రవేశపెట్టాలి.

6–14 ఏండ్ల మధ్యవయస్కులైన బాలబాలికలకు విద్యాసౌకర్యాలు విస్తరించ జేయడం ద్వారా 6–11 ఏండ్లమధ్య వయసుగల బాలబాలికలకు దేశంలో ఒకేవిధమైన విద్యాబోధనవుండేట్లు చూడగల్గటం 4 వ ప్రణాళికలో లక్ష్యంగా వుండాలి.

సెకండరీ విద్యాసంగతి ప్రస్తావించి, మూడవప్రణాళిక అంతానికి 55 లక్షల మంది విద్యార్థులు నాలుగవ ప్రణాళిక అంతానికి 1 కోటి మంది విద్యార్థులు పాఠశాలలలో ఉంటారని శ్రీ కబీర్ తెలియజేశారు. భారత్ వంటి సువిశాలమైన దేశంలో మూసపోసినట్లుగా ఒకేరకమైన విద్యావిధానం ఉండే వీలులేదని అంగీకరిస్తూ 18 ఏళ్ళకుపైబడిన వయస్సులో సెకండరీవిద్య పరిసమాప్తం కావాలన్న తమ ప్రతిపాదనను ఆమోదిస్తే, విద్యాప్రమాణాలు ఒకేవిధంగా ఉండగలవన్నారు.

బహుశార్థ సాధక పాఠశాలలనుగూర్చి మాట్లాడుతూ ఆపాఠశాలలో పాంచేరికత విషయాలబోధన ఒకటి ఉన్నత విద్యకూగాని, ఇటు జీవితంలో ప్రవేశించడానికిగాని లేనంతగా తుంటలంగలదని ప్రొఫెసర్ కబీర్ తెలియజేశారు. "ఇది రెంటికీ చెడ్డరేవడువుగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో పాంకేతికవిద్యను, ఒటుత్పన్నత విద్యాభ్యాసానికి, ఇటు జీవితంలో అడుగుపెట్టడానికి అనుగుణంగా పునర్వ్యవస్థీకరిస్తే సెకండరీ విద్యా స్థిరీకరణ కృషిలో ఒక పెద్దమెట్టు ఎక్కినట్లు అవుతుందన్నారు. "ప్రస్తుత అనిశ్చిత పరిస్థితి తొలగి పోతుంది" నకూడా చెప్పారు.

సెకండరీ విద్యాసమస్యలు పరిష్కారమయితే విశ్వవిద్యాలయ విద్యాసమస్యలు వాటంతట అవే పరిష్కారమవుతాయని శ్రీ కబీర్ తెలియజేశారు. "18 ఏళ్లు పైబడిన వయస్సులోనే సెకండరీవిద్య, పరిసమాప్తం కావాలన్న ప్రతిపాదనను ఆమోదిస్తే, మానసికంగా పరిపక్వస్థితికి రానికి బాలబాలికలను మంచి కళాశాలలలో చూడం. ఈ విధంగా విశ్వవిద్యాలయాలపై వత్తిడి తగ్గుతుంది." అని ఆయన వివరించారు.

డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, మహాసభను ప్రారంభించినందుకు ప్రధానమంత్రికి కృతజ్ఞత వెల్లడిస్తూ, విద్యావ్యవస్థ అభివృద్ధినిమిత్తం ప్రభుత్వవిధానం ఒగ్గేకంగా కొనసాగటం అవసరమన్నారు.

మనదేశంలో విద్యావిధానాన్ని శీఘ్రంగా పునర్వ్యవస్థీకరించ వలసిన అవశ్యకత కలదని చెబుతూ. ఇలాంటి అవశ్యకతవల్లనే బ్రిటన్‌లో రాబిన్స్‌నివేదిక తయారైందనీ, ఉన్నతవిద్యను సంపూర్ణంగా పునర్వ్యవస్థీకరించాలని అది మాచించిందని ఆయన తెల్పారు.

డా॥ అయ్యర్ ఇంకా అలా అన్నారు; "మనదేశంలో విద్యకు సంబంధించిన విషయాలలో నిపుణులు కానివారు అట్టేమంది లేరు. విద్యా విషయక సమస్యలలోనూ, వాటి పరిష్కార మార్గాలతోనూ మనకు ఎంత తక్కువగా సంబంధం ఉంటే, అంత ఎక్కువగా వీరు తమ పిడివాదాన్ని పట్టుకుని వ్రేలాడుతుంటారు. విద్యా ప్రమాణాలు తగ్గాయన్న భావమే పాశ్చాత్యులను, పాశ్చాత్యగ్రంథాలను, విధానాలను నిరంతరం మారుస్తూండటానికి, విద్యా విషయక సమస్యంపై మాట్లాడే అధికారం అంతగాలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులు ఏవేవో ప్రకటనలు చేయడానికి దారితీసింది. దీనివల్ల విద్యకు సంబంధించిన ప్రతి రంగంలోనూ లేవు ఏమి జరుగుతుందో పన్న అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది."

ఉపాధ్యాయుల సమస్య

ఉపాధ్యాయులు తగినంతగా శిక్షణ పొందలేదు. ఉపాధ్యాయులు అసంతృప్తి చెందివున్నారు. ఈ సమస్యను అధిగమించవలసివున్నది. మంచి విద్యాబోధకులు డబ్బు ఖర్చు చేసేందుకు దేశం సిద్ధపడాలి. విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు విశ్వవిద్యాలయ విరాళాల సంఘం ఏదో కొంత మేలుచేసినందులు నాకు చాలా సంతోషంగా వుంది. అయితే సెకండరీ ప్రాథమికోపాధ్యాయులకు కూడా పెంచిన వేతనపు స్కేళ్ళను ఇవ్వాలి.

ఎక్కువమంది బాలికలు పాఠశాలలకు వెళ్ళి చదువుకునేందుకు నీటిగా, మరుగు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తగినంతమంది ఉపాధ్యాయినులు లేనందుకు. ఉపాధ్యాయుల భార్యలకు కొంత డబ్బు చెల్లించి, పాఠశాలలోనే బాలబాలికలకు శ్రద్ధమాలను చూస్తూండేటట్లు చేయగల కోరే పద్ధతి ప్రశంసనీయంగా వుంది.

ఉపాధ్యాయుల వేతనాలను పెంచేందుకు కేంద్రప్రభుత్వం యిస్తానన్న రూ2కోట్లను, పాఠశాల భవనాలను అభివృద్ధి పరచేందుకు బుణంగా యిస్తామన్న రూ 10 కోట్ల మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా ఉపయోగించుకొనకపోవడం విచారకరం.

విద్యాపథకంగా చెప్పబడిన రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక సహాయం లభిస్తుంది. ప్రాథమిక విద్యకునాను అదనంగా రూ 40 కోట్లు, అంతగా అభివృద్ధి చెందని రాష్ట్రాలకు రూ 15 కోట్లు, ఉపాధ్యాయులను తయారుచేసేందుకు రూ 15 కోట్లు, బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి నిమిత్తము రూ 10 కోట్లు కేటాయింపు అవసరమవుతుంది.

నెహ్రూ ప్రసంగం

విద్యకోసం చేసేఖర్చులను తగ్గించుకొనడానికి పెక్కుమార్గాలు వున్నాయని ప్రధానమంత్రి చెప్పారు, ఉపాధ్యాయుల జీతాలు క్రమేణా పెరగాలంటూ నిర్మాణాలమీద పెట్టే ఖర్చులను పొదుపు చెయ్యడానికి ఎంతో అవకాశం కలదని తెల్పారు. "పరిపక్వమైన ఖర్చుతో అనవ్యాంగా" తదూరయ్యే పాఠశాల నిర్మాణాలపై వే. అధునిక పద్ధతులలో చౌకగా శీఘ్రగతిని పాఠశాలల భవనాలు నిర్మించుకోవాలని సూచించారు. (నెహ్రూ ప్రసంగం చాలాసేపటికి నిన్ననే ప్రకటించాం).

గ్రామీణప్రాంతాలలో ప్రాథమిక విద్యావసరులు కల్పించడానికి చాలా ఖర్చు చేయవలసి వస్తుందనీ, ఇందులో అధికభాగం పాఠశాలల భవనాలకే అవుతుందనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు." భవనంలేకపోయినా పాఠశాల ఏర్పాటు చేసుకోవచ్చు." "అనిలయవన్యాశ్రమాలు" శాంతినికేతన్ విశ్వవిద్యాలయంలో తరగతులను మామిడితో వుంటూ విద్యార్థులు విద్యార్థులమనస్సులపై కలిగే ప్రభావంచూస్తూ తరగతులు నాంధనీయం." అనికూడా అన్నారు.

పై చదువులకు సంబంధించినంతవరకూ, పేద విద్యార్థులకు "డోర్మిటరీస్"లో వసతి కల్పించి, గ్రంథాలయాలు, విశ్రాంతి మందిరాలు సహా కొన్ని సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని ప్రధానమంత్రి చెప్పారు.

ఈ నాడు తమ ముందుఉన్న సమస్యలకు "మనకు ఆర్థికంగాకు, ఇతరత్రాసూడా" లందుబాటులో ఉన్న ఎరిపాత్రి మార్గాలను పరిశీలించవలసివుంటుందని రాష్ట్రాల విద్యామంత్రులను, విద్యావేత్తలను శ్రీ నెహ్రూ కోరారు.

మానవీయశాస్త్రాలకంటే విజ్ఞానశాస్త్రాలను బాగా వ్యాపింపచెయ్యటం అవసరమని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. దేశంలో ఈనాడు పస్తున్న మార్పులవల్ల మానవీయశాస్త్రాలలో పట్టభద్రులైనవారికంటె సాంకేతికశిక్షణ పొందినవారికి తేలికగా ఉద్యోగాలు లభిస్తున్నాయి.



అఖిలభారత 10-వ పోలీసుసభ చివరిరోజుసమావేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ హాజరై, గౌరవవిన్యాసాన్ని పరిశీలించారు. ఉత్తమమైన సేవచేసినవారికి, పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

తాత్కాలిక గవర్నరుగా చంద్రారెడ్డి పదవీస్వీకారం

నవంబరు 20 న

హైదరాబాద్, నవంబరు 10: ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి నవంబరు 20 వ తేదీన తాత్కాలిక గవర్నరుగా పదవీస్వీకారము చేస్తారు. అప్పటినుంచి న్యా. పి. సత్యనారాయణరాజు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎం. ఏ. ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 9: 1963 ఏప్రిల్‌లో జరిపిన ఎం. ఏ. డిగ్రీ (ఆంధ్ర పాలజీ) పరీక్షలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఫైనల్

ప్రథమ శ్రేణి: 684 మరియు 686.

ద్వితీయ శ్రేణి: 671 72 *73 74 75 77 79 81 మరియు 85.

తృతీయ శ్రేణి: 669 *70 76 78 మరియు 80.

గమనిక: * గుర్తుకల నంబర్లుగల అభ్యర్థులువెనుకటివరీక్షలో యింకా ఉత్తీర్ణులు కావలసివున్నది.

మద్రాస్ పి. యు. సి.

మద్రాస్, నవంబరు 8. మద్రాస్ విశ్వవిద్యాలయం 1963 సెప్టెంబరులో నిర్వహించిన వి. యు. సి. పరీక్షా ఫలితాలు నవంబరు 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విశ్వవిద్యాలయంలో ప్రకటిస్తారు.

పక్షపాతంలేకుండా పరిపాలనా నిర్వహణ

శాసనసభాపార్టీలో ముఖ్యమంత్రి హామీ: అందరి సహకారానికి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 10:

"పరిపాలనలో పక్షపాతము లేకుండా ఇరుముందు అందరిని సమానముగా చూస్తామని ఒకరిని మూడు అంగుళాలు, మరొకరిని 12 అంగుళాల కొలబద్దతో కొలవమని, ఆంధ్రప్రదేశ్ ఇతరరాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుండాలని అందుకు అందరిసహకారము అర్థిస్తున్నామని" నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభా కాంగ్రెసు పక్ష సమావేశములో చెప్పినట్లు తెలుస్తున్నది.

నేటి సమావేశంలో శ్రీ ఎస్. బి. పిట్టాభిరామారావు నీతి నిజాయితీగల పరిపాలనను, నిష్కల్మషమైన పరిపాలనను ఇస్తామని ముఖ్యమంత్రి చేసిన వాగ్దానమును ఆచరణలో చూపించాలని, ఇంతవరకు అటువంటి పరిపాలనావకాశమున్నట్లు తమకు ఆశ కలుగలేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి మరల ఆ మాటలే చెపుతున్నారు గనుక ఇప్పటికైనా దానిని వారు ఆచరణలోపెడితే సంతోషిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది.

నాగార్జునసాగర్‌లాంటి పెద్ద ప్రాజెక్టులను జాతీయప్రాజెక్టులుగా పరిగణించాలని, మైనరు ఇరిగేషన్ పరిమితిని 20 లక్షలకు పెంచాలని జాతీయాభివృద్ధిమండలి సమావేశములో చెప్పామని, ఈ రాష్ట్రమును ఆదర్శవంతమైన రాష్ట్రంగా చేయాలని ముఖ్యమంత్రి కోరినట్లు తెలుస్తున్నది.

"ఇకనుంచి పరిపాలనలో పక్షపాతంలేకుండా అందరిని సమంగా చూస్తామని ఒకరిని 3 అంగుళాలు, మరొకరిని 12 అంగుళాల కొలబద్దతో కొలవమని, ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతమైన రాష్ట్రముగా నడవాలని అందుకు అందరి సహకారమును అర్థిస్తున్నామని" ముఖ్యమంత్రి చెప్పారట.

రాజమండ్రి కాగితమును వ్యాపార రంగానికి ఇవ్వాలని సలహాసంఘము, ఉద్యోగులుకూడా చెప్పినట్లు, ఈ బదిలీవల్ల రూ 4 కోట్లు వరకు కలిసివస్తుందని, దానిని పోరుపాడుపాంటి ప్రాజెక్టులకు వినియోగించుకోవచ్చని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

"ముఖ్యమంత్రి చాల ఉదాత్త భావాలను వెల్లడించారని, వారిశక్తి సామర్థ్యములు అందరికీ తెలిసినదేనని కాంక్షలో రాము ఈ మాటలు చెప్పనము లేదని" శ్రీ పట్టాభిరామారావు అన్నట్లు తెలుస్తున్నది. అయితే మంత్రివర్గము చేసేపనుల మూలముగా తమకు అటువంటి ఆశ కలగడములేదని, అన్నిరాష్ట్రాలకంటె ఆంధ్రప్రదేశ్ అదర్శవంతమైతే సంతోషిస్తామని శ్రీ పట్టాభిరామారావు అన్నట్లు తెలుస్తోంది. ఒకటిన్నరసంవత్సరాల పరిపాలనను చూస్తే వివిధసంఘాలలో ఏ వర్గము వారు వున్నారో, ఎవరిని వేయలేదో ఆత్మపరిశీలన చేసుకొంటే తెలుస్తుందన్నారట. ముఖ్యమంత్రి వెల్లడించిన భావాలను ఆచరణలో పెడితే పూర్తి సహకారము ఉంటుందని చెప్పారుట.

అకౌంట్సు కమిటీలోను, అసెంబ్లీకమిటీలోను అన్ని పార్టీలకు ప్రాతినిధ్యము ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారుట.

ఒకసంవత్సరము అవకాశము ఇచ్చి చూడవలసిందని, నిష్పక్షపాతముగా పరిపాలనచేసినట్లు రుజువుగాకపోతే 24 గంటల్లో వెళ్లిపోవడానికి సిద్ధముగావున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఒక్కసాధారణ పరిపాలనాశాఖను మాత్రము వుంచుకొని మిగతాశాఖలను ఇతర మంత్రులకు ఇచ్చి జిల్లాలో పదిరోజులుచొప్పున పర్యటించి ప్రజల సమస్యలను ఆకళింపు చేసుకోదలచామని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ శేషావతారం మాట్లాడుతూ పర్యటించ నవసరములేకుండానే ఇక్కడవుండి పరిశీలిస్తేనే పరిపాలనా స్వభావము తెలియగలదని చెప్పారట.

శ్రీ హి గున్నయ్య మంత్రుల సంఖ్యను 20 కి హెచ్చించాలని ఉపమంత్రులను వేయాలని కోరారుట.

మద్రాస్, నవం 8: దక్షిణ రైల్వేవారు నవంబరు 1 నుండి పరిగణించబడిన విద్యా సంస్థలలో పదివే విద్యార్థులకు ప్రయాణ మినహాయింపు సౌకర్యాన్ని పునరుద్ధరించారు. ఈ సౌకర్యము పదిమందికి తక్కువగాని బృందాలకు వర్తిస్తుంది.

రాజధాని వార్తలు

జిల్లాల్లో హోంగార్డ్ సలహా సంఘాలు

రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 8: ఈ క్రింది ప్రాంతాలలో ఈ దిగువ పేర్కొన్న విధంగా హోంగార్డ్ సలహా సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కరీంనగర్ జిల్లా: జిల్లాకలెక్టరు (అధ్యక్షుడు), జిల్లా పోలీసు సూపరింటెండెంటు (కార్యదర్శి), జిల్లాపరిషత్తు: అధ్యక్షుడు, మునిసిపల్ చైర్మన్, ఎం.ఎల్.సి శ్రీ పి. నరసింగరావు, సుల్తానాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణరావు, శ్రీ రామ్ గోపాల్‌రెడ్డి, ఎం. ఎల్. ఏ(సభ్యులు).

బెల్లూరుజిల్లా: జిల్లాకలెక్టరు (అధ్యక్షుడు); పోలీసు సూపరింటెండెంటు (కార్యదర్శి); జిల్లాపరిషత్ అధ్యక్షుడు; శ్రీ అల్లం కృష్ణయ్య, శ్రీ దశరథదానిరెడ్డి, శ్రీ లచెం సంజీవరెడ్డి (సభ్యులు).

మహబూబ్‌నగర్‌జిల్లా: జిల్లాకలెక్టరు (అధ్యక్షుడు) పోలీస్ సూపరింటెండెంటు (కార్యదర్శి); జిల్లాపరిషత్ -అధ్యక్షుడు; శ్రీ సాతూర్ రంగయ్య, శ్రీ కె. కె. రెడ్డి, శ్రీ రాచబోయిన్‌రెడ్డి (సభ్యులు).

ఖమ్మంజిల్లా: జిల్లాకలెక్టరు(అధ్యక్షుడు) పోలీస్ సూపరింటెండెంట్ (కార్యదర్శి) జిల్లా పరిషత్తు అధ్యక్షుడు: శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ కె. పున్నయ్య, శ్రీ రాయ్ కిశోర్, శ్రీ బి. ఎస్. రెడ్డి (సభ్యులు).

ఆదిలాబాద్‌జిల్లా: జిల్లాకలెక్టరు (అధ్యక్షుడు); పోలీస్ సూపరింటెండెంటు (కార్యదర్శి); జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ నికల్ రావు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ నాగేశ్వర రెడ్డి, శ్రీ రామచంద్రరావుఅన్నాజీ (సభ్యులు).

పాఠశాలల్లో శాస్త్రబోధన

డాక్టర్ హుస్సేన్ జహీర్ సలహా

హైదరాబాద్, నవంబరు 8: పాఠశాలల్లోను, కళాశాలల్లోను శాస్త్రబోధనను ఎక్కువజేయకపోతే దేశంలో పరిశ్రమలు, శాస్త్రీయ అభివృద్ధి ప్రోత్సాహకరముగా వుండదని శాస్త్రీయ, పారిశోధన డైరెక్టరు జనరలు డాక్టరు ఎస్. హుస్సేన్ జహీర్ నేడు ఇక్కడ అన్నారు.

ప్రాంతీయ పరిశోధనాకేంద్రంలో ఉనన్య సిస్తూ ఇప్పుడు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలమధ్య కొంత సహకారము ఏర్పడినట్లు డాక్టరు జహీర్ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రాంతీయపరిశోధనాకేంద్రము, ఉస్మానియా విశ్వవిద్యాలయం మధ్య సంబంధము సన్నిహితముగావుందని, పరిశోధనా కేంద్రము సిబ్బంది విశ్వవిద్యాలయంలో ఉపన్యాసాలు ఇస్తున్నారని, ఈ ఏర్పాటు విస్తృతము గావాలని చెప్పారు.

ఉత్సవానికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్‌కు ఫతేసింగ్ రాక

హైదరాబాద్, నవంబరు 9; మతము, లేదా తదితర కారణాలవల్ల గాక కేవలం భాషకోసము పంజాబీసుబాను కోరుతున్నట్లు శిరోమణి అకాలీదల్ అధ్యక్షుడు సర్దార్ ఫతేసింగ్ నిన్నరాత్రి చెప్పారు.

కోర్కెను ప్రభుత్వము అంగీకరిస్తే పంజాబీసుబా కులమత, జాతివివక్షణ లేకుండా అందరిదీ కాగలదనీ, ఇతరులు అధిక సంఖ్యకులుగా వుంటే వారు సిక్కులను పాలించవచ్చని ఆయన విశదముచేశారు.

గౌలిగూడా గురుద్వారాలో జంట నగరాల్లోని సిక్కులు తమ గౌరవార్థము ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వానికి సహాయం చేయవలసిందిగా సిక్కులందరికీ సిక్కునాయకుడు విజ్ఞప్తిచేశారు. అమృత్‌సర్ వెడుతూ నిన్న సాయంత్రము ఆయన ఇక్కడికి వచ్చారు.

శిరోమణి గురుద్వారా బడ్జెటు రు 63 లక్షలలో 20 లక్షలు విద్యనిమిత్తము ఖర్చు అవుతోందని చెప్పారు.

సర్దార్ మల్జిత్‌సింగ్ స్వాగతము చెప్పారు.

చీపురుపల్లి మిల్లు పనివారి తగాదా

పరిశ్రమ ట్రిబ్యునల్‌కు ఉదహరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 8: శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లిలోవున్న ఆంధ్ర షుగర్ బియస్సు సూగరుమిల్లు యజమానులకు, చీపురుపల్లి మిల్లు వర్కర్ల యూనియన్‌కుమధ్య తటస్థపడిన కార్మిక వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం నిమిత్తం పరిశ్రమల ట్రిబ్యునల్ (హైదరాబాదు) కు పంపించింది.

బెల్లూరు లంగర్ సిగార్ ఫ్యాక్టరీ, సిగార్ వర్కర్లు యూనియన్‌లమధ్య వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానానికి ఉదహరించింది.

ఐ. ఎల్: టి. డి. కంపెనీవారికి, కార్మికులకు మధ్యవున్న తగాదాను హైదరాబాదులోని పరిశ్రమల ట్రిబ్యునల్‌కు ప్రభుత్వం ఉదహరించింది.

సహకారం ప్రజా ఉద్యమం కావాలి

సభ్యత్వ దినోత్సవంలో డా॥ గోపాలరెడ్డి సలహా

హైదరాబాద్, నవంబర్ 9: భారతదేశములో ప్రజాసామ్య సామ్యవాదము పరిఢిల్లాలంటె సహకార పుద్యమమును ప్రోత్సహించాలని, దానిని ప్రజాపుద్యమం చేయాలని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు.

డా॥ గోపాలరెడ్డి సహకార సప్తాహం ఆఖరి రోజు 'సభ్యత్వ దినోత్సవమునకు అధ్యక్షత వహించారు',

సహకారసంఘాలు ప్రభుత్వ సహాయంపై ఆధారపడుటను నిరసించి ప్రభుత్వ జోక్యమునకు సావకాశములేకుండా వ్యవహారాలకు నిర్వహించాలని సభ్యులకు డా॥ గోపాలరెడ్డి సలహా ఇచ్చారు.

సహకార సంఘాల కార్య నిర్వాహకులకు గౌరవభత్యము ఇవ్వాలని శ్రీ కొండాలక్ష్మన్ చేసిన సూచనను డాక్టరు గోపాలరెడ్డి సమర్థించారు.

శ్రీ కొండా లక్ష్మన్ సహకార సంఘాల ఉద్యోగులకు శిక్షణ ఇచ్చుటకుశిక్షణ పథకమును ప్రారంభించినట్లు చెప్పారు.

శ్రీ మాధవరావు అన్వారీ, శ్రీ జగన్మోహనరెడ్డి కూడా మాట్లాడారు.

అంతర కళాశాల వ్యాస రచనపోటీలలో నెగ్గిన వారికి బహుమతులను శ్రీ లక్ష్మన్ వెల్లడించారు.

బస్సుకండక్టరు ప్రయాణీకుల మధ్య తగాదా చార్మినార్ పోలీసులచే కేసు దర్యాప్తు

హైదరాబాద్, నవంబర్ 9: మదీనా భవనము దగ్గర 5 వ తేదీన బస్సు కండక్టరు, ప్రయాణీకుల మధ్య పేచీ ఫలితముగా అరెస్టు అయిన శ్రీయుతులు గుప్తా, ఆశోక్‌కుమార్, జీత్‌మల్, సత్యనారాయణ్‌లపై కేసును చార్మినార్ పోలీసులు ఇంకా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో మొదటి ఇద్దరు నిర్యాతులు విరిని ఐ. పి. సి. క్రింద అరెస్టుచేసి బెయిలు మీద విడుదల చేశారు.

బాలికలను వేధించినందుకు శిక్ష

హైదరాబాద్, నవంబర్ 9: ముసారంబాగ్‌లో బుధవారంనాడు ఆడపిల్లలనువేధించినందుకుగాను మూడవనగర మాజిస్ట్రేటు నిన్న శాయలు, నిరసింగరావు, మహమ్మద్ హుస్సేన్‌లకు ఒక్కొక్కరికి 4 రోజులు ఖయిదు శిక్ష విధించారు.

'ఖాస్‌మహల్' కప్పు కూలి ఇద్దరి మరణం

హైదరాబాద్, నవంబర్ 8: హోయిను ద్దౌలా పాలెస్‌లో ఖాస్‌మహల్ కప్పుకూలి హస్మత్‌బీ (50), జానిమియాన్ (9) నిన్న చనిపోయారు. గాయపడిన మరో అయిదుగురిని చికిత్సనిమిత్తము ఉస్మానియా ఆస్పత్రికి చేర్చారు.

మద్రాసు వార్తలు

త్యాగరాయ కళాశాల ఆంధ్ర విజ్ఞానసమితి

మద్రాస్, నవంబర్ 9: సినిమానటులు శ్రీ భూపతిపాత సీతారామశాస్త్రి గురువారము నాడు త్యాగరాయకళాశాల ఆంధ్రవిజ్ఞానసమితి అధ్వర్యాన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్‌లో నాటక కళ స్థితిగతులు, భవిష్యత్ గూర్చి ఉపన్యసించారు. సమితి అధ్యక్షులు శ్రీ టి. వెంకటసుబ్బారెడ్డి స్వాగతము చెప్పారు. ప్రారంభములో డాక్టర్ రజారావు శ్రీ పి ఎస్ ఆర్. ఆంజనేయులు మృతికి సంతాపము తెలిపారు. శ్రీ జి. భావనారాయణ సభాధ్యక్షులు శ్రీ సీతారామశాస్త్రిని పరిచయం చేశారు. శ్రీ శాస్త్రిగారు దుర్యోధన పాత్రలోని కొన్ని పద్యాలను చదివి సభికులను ఆనందింప జేశారు. కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

బాలల పొదుపు వారం

మద్రాస్, నవంబర్ 9: బాలల్లో పొదుపును ప్రోత్సహించే నిమిత్తము సిండికేట్ బ్యాంకు వారు నవంబరు 14 నుండి 'బాలల పొదుపు వారము'ను నిర్వహిస్తున్నారు. ఈ సప్తాహము 14 నుండి 20 వ తేదీ వరకు (రెండురోజులు చేర్చి) జరుగుతుంది.

నాటక రచయితకు సన్మానం

మద్రాస్, నవంబర్ 8: మద్రాస్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ నిర్వహించిన నాటక పోటీలలో ఉత్తమ రచనకు బహుమతిపొందిన 'రక్త సింధూరం' నాటక రచయిత శ్రీ మోదుకూరు సులేమాన్‌కు నవ్యకళా సికేంద్ర (దక్షిణరైల్వే) అధ్యర్యాన సన్మానము జరిగింది. సికేంద్ర అధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

ప్రారంభములో కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావు స్వాగతము చెప్పారు. నవ్యకళా సికేజన్ తరఫున శ్రీఇంటూరి వెంకటేశ్వరరావు నాటకరచయిత శ్రీ సులేమాన్‌కు దుశ్శాలువ కప్పి ఫల పుష్ప చందనములతో సత్కరించారు. శ్రీ టి. రామచంద్రరావు శ్రీ సులేమాన్‌ను పరిచయంచేసి వారు నాటకరంగములకు చేసిన సేవలు విశదముచేశారు.

శ్రీయుతులు కన్నా పార్థసారథి, మద్దాలి రాధాకృష్ణమూర్తి జి. కృష్ణయ్య, ఎస్. యల్. నరసింహం శ్రీ సులేమాన్ పారస్పర సేవను ప్రశంసించారు. సన్మానమునకు శ్రీ సులేమాన్ కృతజ్ఞత తెలిపారు. శ్రీ ఎస్. సేతాలామారావు వందన సమర్పణ చేశారు.

హరికథా కాలక్షేపం

మద్రాస్, నవం 8: శ్రీ రావుబహదూర్ కలువలకన్నన్ శ్రేష్ఠిగారి ఛారిటీస్‌వారి వెం 224గోవిందప్పనాయకన్‌విధి 'కలవలగృహం'లో హిందూపురం వాస్తవ్యులు శ్రీ మాన్ దాసా

డాక్టర్ వద్ద చేయండి!

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY



శుభ్రంగా, హాయిగా, ఆరోగ్యంగా ఉంటుంది - లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేయండి! లైఫ్‌బాయ్ మురికిని మురికి రోగం క్రిములను కడిగివేయును. లైఫ్‌బాయ్‌వల్ల కుటుంబములో అందరి జీవితం ఆరోగ్యవంతం!

ఎక్కడ లైఫ్‌బాయ్ ఉన్నదో అక్కడ ఆరోగ్యము ఉన్నది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి L. 40-83 TL

ఆరోగ్యము పెంచుకొనండి



సంవత్సరమంతా ఆరోగ్యానికి, కుటుంబ మంతా సేవిస్తుంది.



వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

కేవలం నివారిణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా.

- వాటర్‌బరీస్ - సంవత్సరమంతా, పిల్లలకూ, పెద్దలకూ, ఆనందదాయకమైన రుచికరమైన టానిక్కు.
- వాటర్‌బరీస్ రక్తాన్ని బలపరుస్తుంది—నరాలకు సత్తువ నిస్తుంది.
- వాటర్‌బరీస్ ఆకలి పుట్టించడానికీ. జబ్బునుంచి తేరుకొనేవారికీ యిది మంచిది. ఆహార లోపాన్ని యిది పూర్తి చేస్తుంది.
- వాటర్‌బరీస్, కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనే టందుకు ఇది సాటి లేనిది. అనారోగ్యం, ఆకలిలోపం, అలసట, ఖనిజ లోపం, భౌతిక, మానసిక అలసట — వీటిని దూరం చేస్తుంది.

వార్నర్.లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెని (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)

గోదావరిపై రైలు-రోడ్డు వంతెన నిర్మాణం

రాష్ట్రప్రభుత్వానికి రైల్వేల ఉపమంత్రి రామస్వామి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10: గోదావరి నదిపై రోడ్డు-రైలువంతెన నిర్మాణములో రాష్ట్రప్రభుత్వము తమ వాటాను పూర్తిగా భరించుటకు వెనుకాడవలసిన అవసరము లేదని, పంజాబు ముఖ్యమంత్రి రాష్ట్రంలో మాదిరిగా ఈ రోడ్డు వంతెనపై టోల్ సుంకాన్ని వసూలు చేయవచ్చునని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్.వి. రామస్వామి నేడు ఇక్కడ చెప్పారు.

ఉపమంత్రి నేడు ఇక్కడ రైల్వే ఉద్యోగులతో చర్చలు జరిపి, సమీపములో జరుగుతున్న నిర్మాణములనుచూచి సాయంత్రము బయలుదేరి వాల్తేరు వెళ్లారు.

ఆంధ్రప్రదేశ్ సువిశాల ప్రాంతములో రైలుమార్గాన్ని వేయని విషయాన్ని ఆయన అంగీకరించారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రామస్వామి ఇలా చెప్పారు: "నాన్న ప్రదేశాలకే విజయవాడ – మద్రాస్ మధ్య రైల్వే మార్గాన్ని విద్యుద్దీకరణచేసే ప్రతిపాదన పరిశీలనలో వుంది. అందుకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల దక్షిణ ప్రాంతీయ మండలిలో అంగీకరించారు.

ఇక గోదావరిపై 16 అడుగులు వెడల్పుగల వంతెను నిర్మించవచ్చును. కాలు వంతెనకు రూ 6 కోట్లు, రోడ్డు వంతెనకు 1½ కోట్లు ఖర్చు అవుతుంది. రోడ్డు వంతెనను రాష్ట్రప్రభుత్వము ప్రణాళికా సంఘముముందు బుణము తీసుకోవచ్చును. ఇక్కడ టోల్ సుంకము వసూలుచేసి ఆ బుణాన్ని తీర్చివేయవచ్చును. రైల్వేవంతెన 1967 నాటికి పూర్తి కాదు గనుక రోడ్డు వంతెనపూర్తును మూడు, నాలుగు ప్రణాళికలు రెండిటిలోను ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఈ వంతెనకు అవసరమైన ఉక్కును దిగుమతి చేసుకోవలసి వున్నందున రోడ్డు వంతెన నిర్మాణముపై భారతప్రభుత్వము వీలైనంతత్వరలో తన నిర్ణయాన్ని తెలియజేయవలసి వుంది. ఆయన్యము చేస్తే రైల్వేవంతెనకు కావలసిన ఉక్కు దిగుమతికి ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది."

మధ్య ప్రాంతరైల్వే మండలము ఏర్పాటు గురించిన ప్రశ్నకు మాటగా సమాధానము ఇవ్వకుండా "కొత్త మండలాలు ఏర్పాటు చేయుటకు పరిపాలనా సౌలభ్యము పరిగణలకు వస్తాయని, ప్రస్తుతము ఉన్న రైల్వేశాఖ పరిధిలోనే పెద్దగా పుండదని, ఇటీవలయితే ప్రత్యేకపడ కలవుతూ, తరువాత పెట్టవలసి వస్తుందని, ఈ యదార్థాన్ని మరుగు కాగనలేరని" శ్రీరామస్వామి చెప్పారు. అయితే ఈ పరిధిలోను తగినస్థాయిలోవున్నది, లేనిది ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు, ఇది ఇంకా పరిశీలనలో వున్నట్లు, నిర్ణయం తీసుకొనడానికి కొంత వ్యవధి తీసుకుంటుందని అన్నారు.

రాష్ట్రంలో కొత్త రైల్వే మార్గములు గూర్చి ఇలా చెప్పారు: కొత్తగూడెం బొగ్గుగనులకు మధ్య రైల్వే అనేక బ్రాంచిమార్గాలను ఏర్పాటుచేస్తున్నది. కొత్తగూడెం ధర్మల్ కేంద్రమునకు రోజుకు సుమారు 800 వాగనులు సరఫరా చేయవలసివుంది.

కొత్తవలస–భద్రాచలం రోడ్డు, ఒంగోలు లేదా నెల్లూరునుంచి నాగార్జునసాగర్ మీదుగా భాజీపేటకు, హైదరాబాద్‌నుంచి విశాఖపట్నమునకు కొత్త మార్గమును వేయాలని రాష్ట్రప్రభుత్వము సిఫారుచేసింది. నాగార్జునసాగర్‌ము రైల్వేమార్గములో ఏవిధంగా నైనా కలుపకతప్పదు. కొత్తవలస – భద్రాచలం రోడ్డు మార్గము బొగ్గుగనులను కలుపుతున్నందున పరిశీలించగలదే. ఇది 120 మైళ్ల కొండ ప్రాంతములద్వారాపోతుంది. ఇంద్రావతి నదిపై వంతెన నిర్మాణము జరుగవలసి వుంటుంది."

రవాణా వసతిని మరిమూడు 120 వాగనుల రైలుకు మూడు డీజెల్ ఏర్పాటు చేసి దాన్ద్వారా 7 వేల టన్నుల సరుకు రవాణా చేసి అవకాశముందని శ్రీ రామస్వామి అన్నారు.

"కృష్ణమీద రెండవ వంతెనను చేపట్టి పూర్తిగావడములో రోజుకు 150 రైళ్ళు ఒకటి ఒకటి ప్రయాణం చేస్తాయి. ఇప్పుడు విజయవాడమీదుగా 2400 టి. జి. లోపు 300 టిటిఎగేలోపు వాగనులకు బదులు పరఫరాకు ఇంజిన్లు పుడ్డాయి. దీనిమొత్తముమీద మూడు 30 వేల వాగనులకు ఇంజిన్లు పుడ్డాయి. ఇవంతా రైల్వేశాఖకు బరోబా రవాణాలో సమానము. వెదురు ముడిగుంటి మీదుగా అత్యవసర వస్తువులన్నింటి రవాణా చేస్తున్నాము" అని రైల్వేశాఖ ఉపమంత్రి చెప్పారు.



మాజీ ఫ్రెంచిప్రధాని ఎడ్గార్ ఫౌరే తన సతీమణితోసహా నవంబరు 7-న ఢిల్లీవచ్చి ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

ప్రాజెక్టు పనుక్తి లేకుండా భారీయంత్రాల సరఫరా

ఋణసహాయం తీరుపై చర్చలకు త్వరలో బ్రిటిష్ అధికారి రాక

న్యూఢిల్లీ, నవం 9: బ్రిటిష్ ప్రభుత్వ విదేశీ సహాయ విభాగం అధికారి శ్రీ ఎస్. మిల్నర్‌బారీ ఈ నెల 25 న ఇక్కడికి రానున్నారు. తృతీయ ప్రణాళికా కార్యక్రమాలు ఏ విధంగా అమలు జరుగుతున్నదీ వాస్తవ ప్రణాళిక ఏ విధంగా వుండబోతున్నదీ బ్రిటన్ సహాయం ఎట్లా వినియోగం అవుతున్నదీ ఖుద్దుగ చూడటానికి ఆయన ఈ యాత్ర తలపెట్టినట్లు తెలిసింది.

బ్రిటన్ ఇప్పుడు మనదేశానికి సాలీనా 3 కోట్ల పౌనులు ఋణసహాయం చేస్తున్నది. దీనిలో చాలా భాగం భారీయంత్రపరికరాల రూపేణా వుంటున్నది. ఈ రూపంలోనే ఎక్కువ సహాయం కావాలని మనదేశం కోరుతున్నది. అయితే ఫలానా సామగ్రి ఫలానా పని కోసంఅని నిర్దిష్టంకాకుండా విడిగావుంటే ఎక్కువ ఉపయోగకరం అని మనదేశం అభిప్రాయం. ఈ విషయం ఇంగ్లండుకు తెలియజేయటం అయింది.

పాశ్చాత్యదేశాలు కొన్ని ఇటువంటి సహాయం నిర్దిష్టంగా వుంటేనే, ఫలానాదేశం సహాయంతో ఫలానా పని జరిగిందని చెప్పుకోవటానికి ఎక్కువ వీలుగా వుంటుందని అభిప్రాయంలో వున్నాయి.

ఈ నెలాఖరులోగా ఏమార్పు అనివార్యమైనదని శ్రీ బారీ ఇక్కడ జరిపే సంప్రదింపులలో తేలవచ్చు.

మూడవ ప్రణాళిక అమలుపై ఇటీవల జరిపిన పరిశీలన ఫలితం, మిగతా సంత్సరాలలో అవసరాలగురించి అయనకు తెలియజేయబడవచ్చునని, ఆ రీత్యా ఫీజిబిలిటీలో జరగబోయే సహాయక బృందం సమావేశంలో కోరబోయే దేమిటో ముందుగానే అయనకు తెలియవచ్చునని తెలిసింది.

దేశరక్షణకు బ్రిటన్‌చేసిన చేస్తున్న సహాయం కూడా ఈ బారీ ఇచ్చే సంప్రదింపులలో చర్చకు రావచ్చు.

శ్రీ బారీ ఈ నెలలో 10 రోజులు వుంటాయి. బొంబాయి కలకత్తా కూడా వెళ్ళి పరిశ్రమలు వ్యాపారస్థులతో సంప్రదింపులు జరుపుతారు. (శ్రీ ఫ)

వరద బాధితులకు అమెరికా దుస్తులు

గుడివాడ, నవంబర్ 9: అమెరికాలోని 'సెవెంతు డే అడ్వెంటిస్టు చర్చి' సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని వారి ప్రతినిధి పాస్టర్ బి. ఎస్. మోసెస్‌ద్వారా వరదబాధితులు సహాయార్థం 521 దుస్తులు పంపారు.

స్థానిక డిప్యూటీ కలెక్టరు శ్రీ డి. సుబ్బరాయుడు పర్యవేక్షణక్రింద పంపిణీ జరుగుతుంది. డిప్యూటీ తహసిల్దారు గార్లు వర్ణపెట్టిక లేకుండా మండపాడు, పట్టణంలో గ్రామాలలో వరదబాధితులకు ఈ దుస్తులను పంచిపెట్టారు. (స్వ. వి.)

పెట్టుబడులను ప్రోత్సహించే విధంగా పన్నుల వ్యవస్థ

మారాలని శ్రీ భరతరాం సూచన: వ్యవసాయరంగంలో ఉత్పత్తిపెరుగు విచారం

కర్నూలు, నవంబరు 9: పెట్టుబడులు పెట్టడానికి వీలు కలిగేలా విధంగా పన్నుల వ్యవస్థ వుండాలని భారతీయ వాణిజ్యమండలుల అధ్యక్షులు శ్రీ భరతరాం నేడు సూచించారు. కరి మయిన మార్పులు చేయడంగాని తరుచు మార్పులు చేయడంగాని జరుగకూడదని, పెట్టుబడుల కార్యకలాపాలు అప్పుడే నుంచుగా పోగే అవకాశం వుంటుందని చెప్పారు.

ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, యు. పి. శాఖల పారిశ్రామిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ భారతరాం ఇలా అన్నారు.

"దేశంలో పన్నులు చాలా ఎక్కువగా వుంటున్నవి. వీటి సహాయ సంస్థలలోనుంచి నిధులు పొందగలిగినందుమాత్రాన కంపెనీలు జమవృద్ధి కలాంపు దాన్నాపెట్ పన్నువ్యవస్థ అత్యధికలాభాల పన్నులపేటు మూలంగా అవ్వలు తమ్ముకున్న కంపెనీలు తిరిగి పెట్టించడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. దీని ప్రభావం దీర్ఘకాలంలో పెట్టుబడులపై పడుతున్నది కూడాను."

"దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయానికి ప్రముఖ స్థానం వున్నది. ఈ రంగంనుంచే జాతీయాదాయం అధికంగా వుంటున్నది. వ్యవసాయోత్పత్తి చాలా నిరుత్సాహకరంగా వుంటున్నది. ఆహారధాన్యాల ఉత్పత్తి 8 కోట్ల టన్నులకే పరిమితమవుతున్నది. దేశ రక్షణ అభివృద్ధి అర్థిక అవసరాల దృష్ట్యా చూస్తే ఈ పరిస్థితి హీనంగా వున్నట్లు లోస్తున్నది. వ్యవసాయరంగంలో అధికే మిగులు సంపద బహుకొద్ది అయినందున ఇతర రంగాలలో మంచే సంపద బాగా రావలసి వుంటుంది. జనాభా పెరుగుదలను జాతీయాదాయం పెరుగుదల రేటుతో పోల్చిచూస్తే చాలా ప్రమాదకర మయిన పరిణామాలే సంభవమని అభిప్రాయ కలుగుతున్నది."

"ఉత్పాదిన పారిశ్రామికాభివృద్ధి విషయంలో ఎదుర్కొనే ముఖ్యమయిన ఇబ్బంది ఎక్కువదూరం నుండి పదార్థాలు రవాణా చేయడం. ఉదా: కర్నూలు. అక్కడనుంచి మళ్లీ వెనక్కి, ఇలా విదేశీ మార్కెట్లకు రవాణా. ఇదంతా బోలెడు ఖర్చు."

"అదనపు ఎక్సయిజు సుంకాన్ని ప్రవేశపెట్టి పన్ను రద్దు చేయాలని ఉద్దేశ్యం ప్రాంతమందలి నిర్ణయం తీసుకున్నందుకు హర్షించవలసి. ఇతర రాష్ట్రాలకు ఇది ఆదర్శం."

కాకినాడ సబ్-జైలు నుండి ఖైదీ పరారీ

పిఠాపురంలో అరెస్టు: ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

(స్వ కీయ విలేఖరి)

కాకినాడ, నవంబర్ 9: సముఖ అంతరాష్ట్రీయ మోసగాడు మితిలేష్‌కుమార్ ఉర్ఫ్ నటార్‌లాల్ మొన్నరాత్రి కాకినాడ సబ్-జైలునుండి తప్పించుకొని పరారీఅయ్యాడు. నిన్న సాయంత్రం పిఠాపురంలో పోలీసులు నటార్‌లాల్‌ను తిరిగి అరెస్టు చేశారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ రాఘవే ప్రభావు నటార్‌లాల్‌ను ఇక్కడకు తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా నటార్‌లాల్ పరారీసమయంలో డ్యూటీలోవుండిన ఇద్దరు రిజర్వు కానిస్టేబుల్స్‌ను అనుమానంపై సస్పెండ్ చేయడమైనది.

పిఠాపురం సుగర్‌మిల్స్‌వారి మోసంచేసిన కేసు సందర్భంగా మితిలేష్‌కుమార్‌ను పాల్సా సెంట్రల్‌జైలునుండి ఇక్కడికి తెప్పించడం జరిగింది.

సబ్‌జైలు వాకిలి ఇనుపతలుపొకటి విరుగగొట్టబడినది. మరొక ఇనుపకడ్డీ పూర్తిగా నలిచివేయబడినది.

మితిలేష్‌కుమార్ పశ్చిమగోదావరి పాలకొల్లు సెంట్రల్‌జైలులో ఉండగా ఇటీవల కాకినాడ సెంట్రల్‌జైలుకు తరలించబడినట్లు తెలిసింది. పోలీసు శ్రీ రాఘవేంద్రరావు, ఎస్-ఇన్‌స్పెక్టర్ శ్రీ భూపాల్ గార్లు సిబ్బందితోవెళ్లి, రిక్షాలో పిఠాపురం చేరుతుండగా ముద్దాయిని అరెస్టుచేశారు. ఈ సమాచారము తెలిసినవెంటనే కాకినాడ పోలీసు సూపరింటెండెంటు వెళ్ళి ముద్దాయిని ఇక్కడకు తీసుకువచ్చారు.

తెల్లకాగితాలను జాగ్రత్తగా రు 50 నోటు కరెన్సీనోట్లుగనే భ్రాంతికొల్పేట్లుగా కట్టలు కట్టి డ్యూటీలోవున్న రిజర్వు కానిస్టేబుల్స్‌కు ముద్దాయి యిచ్చినట్లు, కానిస్టేబుళ్ళు చూచిమాచిన్నట్లుగావుండగా ముద్దాయి జైలునుండి లప్పించుకొని పరారీఅయినట్లు తెలుస్తున్నది. కాగితాలకట్టలు స్వాధీనం చేసుకోబడినవి.

ముద్దాయి నటార్‌లాల్ కామర్స్ గ్రాడ్యుయేట్.

ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు అమలు

రైతులు ఎకరానికి రు. 100 చొప్పున ఇస్తే వెంటనే ప్రారంభం: రివెన్యూమంత్రి హామీ

(స్వ కీయ విలేఖరి)

కాకినాడ, నవంబరు 9: రైతులు ఎకరానికి రు 100ల చొప్పున ఇస్తే ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు వెంటనే అమలు జరుపబడుతుందని రివెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ ప్రాంతాల రైతులకు హామీ యిచ్చారు.

బట్టాపట్టాల పంపిణీ శ్రీ పోలు దుర్గాప్రసాదు (ఎం. ఎల్. ఎ), పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ ఎల్. భావన్న (ఎం. ఎల్. ఎ.–పిఠాపురం)గార్లు ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు అమలుకుగాను రైతులు ఎకరానికి రు 100 చొప్పున యివ్వాలని విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రాజెక్టుకు అంచనాలను కేంద్రజల విద్యుత్ మండలి మంజూరుచేసింది. అంచనాల మొత్తము రు 2 కోట్లు.

రివెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఏలేరు వరదకు గురైనప్రాంతాలను మొన్న సందర్శించారు. వరదలవల్ల పరిస్థితులకు, రోడ్లకు కల్గిన నష్టాన్ని మదింపు చేసేనిమిత్తము మంత్రి వరద ప్రాంతాల్లో పర్యటించారు. పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ ప్రాంతాలు ఏలేరు వరదవల్ల దెబ్బతిన్నవి.

ఏలేరు మురుగుకాల్వలను వెడల్పు చేయవలసిందిగాను, కుంద్రకోట తదితరచోట్ల కొత్త వంతెనలను నిర్మించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ పెద్దాపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రత్నారావు మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు. మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, వరదలవల్ల నష్టపోయిన అధికారులు మదింపుచేస్తున్నారని, అ నష్టం ఆధారంగా రెమిషన్‌మంజూరు చేయబడుతుందని చెప్పారు.

"కష్టసమయంలో రైతులకు సహాయం చేసేందుకు వీలుగా రెమిషన్ నిబంధనావళి సవరణలు చేయబడుతుంది. వరదను అదుపు చేసే శాశ్వతచర్యలను ప్రభుత్వం అమలుచేయదలచింది. సదీజలాలను వినియోగించదలచింది. కాని నిధుల కొరతవల్ల అలా చేయలేకపోతున్నది." అని మంత్రి అన్నారు.

వెంకటనగరం, పత్తిపాడు తదితర గ్రామాలను సందర్శించినమీదట మంత్రి తునికి వచ్చారు.

అక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ వి.వి. రాజు (ఎం. ఎల్. ఎ) మంత్రికి స్వాగతం చెప్పారు. మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, "విధినదులకు సంబంధించిన పథకాలను అమలుజరుపడం అత్యంత శక్తిమంతమని నాకుతెలుసు. కాని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకుగాను నీటాచేసే ఖర్చువల్ల ప్రభుత్వము ఈ పథకాల అమలును చేపట్టలేక పోయింది. నాగార్జునసాగర్‌ను జాతీయ ప్రాజెక్టుగా పరిగణించవలసిందిగా కేంద్రప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశాము. కేంద్రము అలాచేస్తే చిన్నపథకాలను రాష్ట్రప్రభుత్వం అమలుపరుచు నీలుపడుతుంది" అన్నారు.

శ్రీ వి. వి. కృష్ణంరాజు మంత్రి గౌరవార్థం విందుచేశారు. మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి గొల్లప్రోలులో రైతులసభలో ఉపన్యసించారు. నూర్లకొలది ఎకరాలలో వరదలవల్ల దెబ్బతిన్న మిరపపంటకు రెమిషన్ యిస్తామని రైతులకు కోరుతూ రైతులుమంత్రి గార్కి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

ఆ తరువాత కాకినాడకువచ్చి, శాసనసభ్యులు ఎల్లా అధికారులు, రాజకీయ పక్షాలలోని ప్రముఖులతో మంత్రి ఉపన్యసించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ టి. రామస్వామి, కలెక్టరు డా. రామ్ కె. వేపా తదితరులు మంత్రిపంట పర్యటించారు.

ఇండియన్ ఓవర్‌సీస్‌బ్యాంకు బ్రాంచి కార్యాలయానికి శంకుస్థాపన చేసే నిమిత్తము మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడనుండి రాజమండ్రివెళ్లారు.



ఒక బస్ లేక లారీ టైరు ఎప్పుడైనా అరిగిపోతే అది ఈడుగల అదనపు మైలేజి రిట్రెడింగ్ విశిష్టతమీద ఆధారపడి ఉంటుంది. టివియస్‌వారు చేసే శాస్త్రీయ క్రమైన రిట్రెడింగ్ వల్ల టైరు తిరుగా తిరుగా రిట్రెడ్ చేయించుకోవానికి వీలుగా ఉంటుంది. మీకు అదనంగా 40,000 మైళ్లదాకా వస్తుంది.

టివియస్ రిట్రెడ్‌లు ఎందుకు అదనపు మైలేజీని ఇస్తాయి

టివియస్‌వారి రిట్రెడింగ్‌కు తీసుకు రాబడ్డ టైరులో వున్న చిన్న చిన్న గాలి పెంకులు పోకుల కనబడ్డాయి. అవి లోపలకేసింగ్ లో గ్రుచ్చుకొని వాస్తవంగా అన్ని చిక్కులు కలిగిస్తాయి. టివియస్‌లో అతి జాగ్రత్తగా పరిశీలించబడి ఈ చిన్న చిన్న పగుళ్లను కనుగొంటారు.

టివియస్ కేసింగ్‌ను గట్టి పరుస్తారు

దెబ్బలను రిపేరుచేసే కేసింగ్‌ను కొత్తదానంత గట్టిగా చేయడంవల్ల మైలు తిరిగి తిరిగి రిట్రెడ్ చేయడానికి వీలవుతుంది.

నడరన్ రోడ్డవనివాడు సాలీనా నడుపుతున్న 3.2 కోట్ల బస్సులు మరియు లారీ మైలేజీమీద టివియస్ రిట్రెడ్‌లు పరీక్ష కావింపబడి ప్రతిపాదింపబడ్డాయి. టివియస్ రిట్రెడ్‌లువల్ల మీకు నమ్మదాయకంగా టైరు చాలా మైళ్లు వస్తుంది. కాబట్టి మీ పొమ్ము ప్రతి రూపాయికి అదనపు టైరు మైళ్లు వస్తాయి.

భారతదేశములో టివియస్ రిట్రెడ్‌చేసిన పెద్ద వంస్థ

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ వంస్థ)
పుదుక్కోట్టై - మధురై - కొయంబత్తూరు - బెంగుళూరు – తిరునల్వేలి

"నీవంటపని ముగియుట లేదా?"



ఇప్పుడింకే మాత్రము కాదు!

ఎందుచేతనంటే నేను ప్రతిదినము రెండు కప్పుల బోర్న్-విటా తీసుకుంటాను. అది నాకు ఎక్కువ ఉత్సాహాన్ని యిస్తోంది. అందువలన యిప్పుడు వంట తొందరగా అవుతోంది.

BOURN-VITA

బలము మరియు శక్తి కోసం

తయారు చేయువారు:
Cadbury's

15.11.63 నుండి
మధురము
మాబెలం
కృష్ణవేణి
థియేటర్‌లో

నిర్మాత: వి.యస్.నారాయణ
దర్శకత్వం: జోసేపూడి కృష్ణమూర్తి
గోకుల్ పాడిక్షన్స్
శ్రీ తిరుపతమ్మ కథ

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703